14 పేజీలుఅణా:　　స్థాపితం 1930　　R. No. M. 3152

# జమీన్ రైతు

"Zamin Ryot" Nellore.
(A National Kisan Weekly)

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 12　|　శుక్రవారము : నెల్లూరు : 7—2—41　|　సంచిక 6




## 'ఆంధ్రప్రభ' దేశాభిమానం

తనమన అనకుండా న్యాయంచేసేవాడు చర్చిహిల్.
తనవారిమేలుకై పరవారికి కీడుచేసేవాడు రూజువెల్టు.
వృధాగా పరవారికి చెడుపు చేసేవాడు హిట్లరు.

—అభినవ భర్తృహరి.

ఆంధ్రావళి మొదముఱ జొరయ- ఆంధ్రప్రజకు రాజకీయజ్ఞానజ్యోతిని చూపను పుట్టింది, ఆంధ్రప్రభ దినపత్రిక అని దాని అధికారులు వారి అభిమానులు అనుకొంటారు. అట్లనే మనమూ అనుకొన్నా ఇతరపత్రికలవారు కోపపడరు. ఆంధ్రులకు ఇంగ్లీషుపత్రికలథోరణి రుచిజూపి, వృధా కాలయాపనం కాకుండా చేసినందుకు యీపత్రికను ప్రశంశించాల. దానికనే మాబోంట్లు దీపట్ల విశేష ఆదరాభిమానము చూపేవాళ్ళము. కాని, ఇక నెల్లూరులోమాత్రంచూపడం పాపము. (ఇతరత్రా దానిఅభివృద్ధిని కాంక్షించాల్సిందే) ఇట్టిదే ఇండియన్ ఎక్స్ప్రెస్ పట్లగూడ మా అభిమానం, దీనికి కారణం వినండి:-

ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారు మా నెల్లూరు పెద్దల ప్రథమశ్రేణిలోనివారు. కుటుంబమంతా దేశారాధకులే! వారిఅల్లుడు పోషణార్థం యీ రెండుపత్రికల ఏజెంసీ యిప్పించినారంటే ఇచ్చినవారుచేసినది న్యాయమైన పారితోషికమే అనాల. ఇక ఏజెంటు అర్హత చూడండి:- ఎక్స్ప్రెస్‌ను 20 నుండి 140 కి చేశాడు- అమృతాంజనంతోబాటు విశ్వవ్యాప్తమైన ఆంధ్రపత్రిక ఒత్తిడిలోగూడ ప్రభను పైకిలాగుతూవచ్చినాడు. పల్లెలవారికి యింకా ప్రభ నోటబట్టలేదు- ఏజెంటు ఏమిచేస్తాడు?

అతర్వాత పత్రికాధిపతులకు - నెల్లూరు వారైన కాసా సుబ్బరావుగారి స్నేహ పక్షపాతంవల్ల వ్యాయానికంటె పలుకుబడిమీద మొగ్గ ఏర్పడింది. 2, 3 నెలలనాడే సుబ్బరావుగారి 'ఒకఒకట్లు ఒకటి' స్నేహితుడుకి యీ ఏజెంసీలు ఇప్పించాలని ప్రయత్నాలు జరిగి డిపాజటుగూడ కట్టించుకొన్నారని పుకారు. పాతఏజెంటుకు ఈ అలుకు తెలియదు.

ఇంతలో ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారు ఒక ఘోర తప్పిదం చేయబోతున్నారు - అంటే సత్యాగ్రహంలో జైలుకు పోబోతున్నారు. ఇట్టి క్రిమినల్‌కు - జాతీయ పత్రికలతో సంబంధముం దరాదని గాబోలు!- యీ సాకుతో - మీరు జైలుకుపోతే పనిజరుగదు - అని ఏజెంసీ పూడ తెరకను అవకాశం- కల్పించుకొని అనుకొన్నపని అట్లే చేశారు. సెబాస్!- వెంకటసుబ్బయ్య దేశాభిమానానికి - మాతృసేవకు యింతకంటె మహత్తర బహూకరణం దొరకుతుందా! వ్యాపార దేశాభిమానులు పత్రికాధిపతులకు ఇంతకంటె దేశభక్తులకు సహాయముచేయు అవకాశం దొరకుతుందా? మన వూరివారు ఇందు పూజారికావడం అందరికీ ఎన్నదగిన గౌరవమేగదా!

వెంకటసుబ్బయ్యగారు పనిజరిపే అసలు యేజెంటుగాని సంగతి వీరికి బాగా తెలిసిందేగదా! ఇక జైలుయాత్ర సాకుగా పెట్టుకోవడం యీ పత్రికలకు కళంకమనే మా సొద. ఈ కారణం కాకుంటే ఇంకొక కారణం కల్పించలేకపోతారా తెలివిగలవారు? మేకపిల్లను చంపను తోడేలుకు కారణాలు దొరకలేదా!

దీనిఫలితంగా 200 చేస్తానన్న కొత్తఏజెంటు మాట అటుండనిచ్చి 70 శ్రీప్రెస్‌కులాస్తి అయినవి. ఇది పత్రికపై నెల్లూరుద్వేషం కాదు - గాని వెంకటసుబ్బయ్యగారి దేశారాధన తత్పరతపై అభిమానమే! మాకు కొత్తఏజెంటు మిత్రుడే - కాని యీపత్రికలకు ఎవరు ఏమిచేసినా, అది పత్రికలపై - అధికారులపై - ఏజెంట్లపై అనూయగా భావించరాదు - అది అధికారుల చర్యపై గర్హణంగా భావించాల.

ఇప్పటికి మించిందిలేదు - పొరపాటు సవరించుకొని తమ జాతీయాభిమానానికి ఆపాదించే కళంకాన్ని బాపుకోవాలని నారాయణమూర్తిగారిని, కాసావారిని కోరుతున్నా. వెంకటసుబ్బయ్యగారి పోషకవృత్తిని పూడతెరకను ఇదిఅదును కాదని సూచిస్తున్నా.

*

## వెంకటరెడ్డి ఏంది? మరలా నాయుడుఏంది?

ఒకదేశం పేర్లు ఒకదేశానికి వింతగాతోస్తవి. ఒకజిల్లావి ఇంకొకజిల్లాలకు గూడ కొత్తగావుంటవి. ఇంతెందుకు కనిగిరి మాలకొండలు - ఆత్మకూరు మల్లెంకొండలు- నెల్లూరు కోవూరు సుబ్బరామ - దశరధరామ అనే రామమయమైన పేర్లకు కొత్త. ఇందుకూరు వైరాగులు- సైదాపురం కోశయ్య - రాపూరు కిద్దలయ్యలకు క్రొత్త. ఇది గాక - హిందువులకుండే 33 కోట్ల దేవతలు - 70 లక్షల గ్రామదేవతలు, వూరికొక అంకమ్మ - పోలేరమ్మ - పోతురాజువంటివి 210 లక్షలు; కల్లు 35 కోట్లా 80 లక్షల దేవతలుండే వీరిపేర్లు జాలక అన్యసంప్ర హాజరత్ - నావూరు మీరయ్య- కమ్మారు మస్తానయ్య గూడ బయలుదేరుతున్నారు హిందువులలో.

ఇక గోదావరిలో వెంకటరెడ్డి అనేది బహు వ్యాప్తనామము. అన్ని జాతులలో వున్నారు యీ సంకరరెడ్లు - వెంకటరెడ్డిపంతులు - వెంకటరెడ్డిరాజు - వెంకటరెడ్డిశెట్టి - వెంకటరెడ్డినాయుడు- ఇట్లా. ఇంతకు యీవెంకటరెడ్డి ఆప్రాంతాలలో ఒకదేవత! ఆయన మొక్కుబడితో పుట్టిన అన్నిజాతులవారును రెడ్లే! మన జిల్లారెడ్లు - వెంకట (రెడ్డి) రెడ్డి అని ఒకదానిని బ్రాకెట్‌లో పెట్టుకోవాల గాబోలు!

*

## దండాయుధపురం చాకిరేవులు

పాపం! కోయింపుఆవక వూరిమయిలనంతా శుభ్రం చేస్తారు మానవ పరిశుభ్రతలు - పేరు గాని స్వజనులు చాకలోళ్లు. కాబట్టే చాకిరేవు ఎప్పుడూ వూరిబయటనే వుంటుంది. బొంబాయి- మదరాసు మొదలగు పట్టణాలలో 'ధోబీతలావులు' ఒకచోట నిర్మింపబడి మునిసిపాలిటీ వారిచేత పాలింపబడతవి. కాని దండాయుధపురానికి యీ చీడఎప్పుడు వదలుతుందో! జెరాయితీ హక్కుక్రింద వీరు దండాయుధంపిళ్లైకు తిరగబడవచ్చునుగాని, మునిసిపాలిటీవారికి తిరుగబడ లేరు గదా! రాజన్ గారి హెల్తుఆక్టు తర్వాతగూడ యీగోల - యీకంపును - సకమంగా మునిసిపాలిటీ పన్నుగట్టే దండాయుధపుర వాసులకు తప్పించకుంటే అవసరాల ఛేర్మన్ చంగన్నను ప్రాసిక్యూట్ చేయవలసి వస్తుందేమో! చాకలివాళ్ల 'హక్కు'లంటే ఆక్వైయరుచేసి, వారిని దూరంగా పంపవలసిన బాధ్యత మునిసిపాలిటీ వారిది - యీపని చేయించవలసినది ఆవార్డు కౌన్సిలరు. వీరందరూ కొంచెం శ్రద్ధబట్టి యీపని చేయించాల - అని కోరిక.

★

## హరికధ డ్యాన్సు

యీలంపెర్రి (గోరంటాటుకు పర్యాయపదం)కి నెల్లూరుకు అగ్రతాంబూలం. అయితే బయలుదేరి వచ్చేవారి గ్రహాలు బాగుండాల - ఒక్కొక్కడి వూరిపెద్దలంతా బ్రహ్మరధం పడుతారు. రామాయణం శాస్త్రులవారు పాటబడ్డారు కాబట్టి వారి సంగతివదలి కొప్పరపు ఆశుకవుల అదృష్టంచూడండి. మొదటి నుట్టడిలో శివరామయ్యగారి బురుజుకట్టి రెండుచేతులా (కాదు 4 చేతులా) జరిపినారు. మరల 2nd Campaign గూడ జరిపినట్లున్నది వీరు. ఇంతకుముందు వచ్చినప్పుడు పల్లెలకు ప్రాకి "కళలకు కొడ్డి శ్రీ సుబ్బరామరెడ్డి" "బహుళోమాలముడ్డి" ఇత్యాది కవిత్వంతో సొంత రైలుచార్జీలతో ఇల్లుచేరినారు యీకవిపుంగవులు. దివానికి ఒక కవితాసభకంటె సాటిలుకు ఒక పుస్తకంవ్రాసి శుంభంగురమైన వారి ఆశువిత్వానికి శాశ్వత గూర్చరాదా?

ఇప్పుడు కురంగేశ్వరరావుగారట - ఒక హైస్కూలు టీచరు. హరికధలకు డ్యాన్సురూపకంగా ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికి 20 కథలు అయినవి. శ్రీయాయన కొడుకు పెండ్లికిగా ఇంకెన్ని కథలు జరుగునో లెక్కబెట్టాల. ఇక బయలుదేరిన వేళావిశేషమంటే!

వీరికథలలో నృత్యంజాస్తి! అతర్వాత పాట! ఒకపాటను 3 గంటలు గూడ సాగదీయగలరు. కాబట్టే వినుడు. ఇక భక్తిపారవశ్యం అలుపు వచ్చినప్పుడల్లా వస్తుంది. ఈ భావప్రదర్శనం అభినయంలో సులభంకదా! వీరికి రు 25 లు ఇచ్చినా దండుగలేదు. ఎందుకంటే రాత్రి 9 గంటలకు ప్రారంభిస్తే తెల్లవారాల్సిందే! దివాల తెరబడి ఒక పనిమీదనే కూర్చుండే కురుగంటి రాఘవరెడ్డికి గూడ వినుగెత్తి వాయిస్తుండిన ఘటం అక్కడ పెట్టి సుబాపిలాలు చూదిరి అంతర్ధానమైనాడు. అలుపులేనివారుకాబట్టి భాగవతారును కురంగేశ్వరరావు అని అంటే బాగుంటుందేమో!

★

## దండాయుధపురం

అసలు యీపేటకు దండాయుధపురం అని పేరెందుకు వుండాల? తెలుగువారికి దండాయుధుడు యముడు - తగినట్లే దక్షిణదిశ. ఆదిలోనే అపశకునం! అదిగాక రావుసాహెబ్ సంపాదించుకొని - దానిని పోషించుకోవడందప్ప పిళ్లైగారు నెల్లూరుకుసంగతి అటుండనిచ్చి ఆ పేటకు ఏంచేస్తున్నారు. దబ్బుతీసుకోని వోటు యిచ్చినాడు- పార్కు అని మునిసిపాలిటీవారికి చెప్పి - ఇతరులకుఅమ్మి ఒకరకమైన కిండల్ చేసి ఏడిపిస్తున్నారు. కోర్టుకేసులేదు- సమష్టి ప్రయోజనానికి వీలేమిచేయలేదు- కాబట్టి వీరిపేరే వుండరాదు ఆనోటికి- మునిసిపాలిటీవారు 'శంకాడ శ్రీనివాసపురము' గామార్చాల. వెంకటయ్యగారు ఇంతకుముందు - పేర్లు స్థానికులవిగా వుండాలన్నారు- వీరు యిప్పుడు ప్రత్యేకశ్రద్ధ వహించి ముందు యీపేరు మార్పించేటట్లు చేయాలని మనవి.

పేటవాసులుగూడ యిందు తగినశ్రద్ధవహించాల

*

—కొరవ 6-పేజీలో.

[చైనా యుద్ధంలో తిరిగి, కక్కు లేక మింగలేక జపాను అవస్థపడుతున్నది. అందుకని చైనా జాతీయ ప్రభుత్వాన్ని గదు కీలుబొమ్మ, వాంగ్ చింగ్ ప్రభుత్వాన్ని ఏకం చేయడానికి సంసిద్ధంగా వున్నామని జపాను ప్రభుత్వం ప్రకటించవలసి వచ్చింది. అసలు ఈ ఐకమత్యానికి ప్రధానంగా కావలసిన వాంగ్ చింగ్ సిద్ధంగా వున్నాడని వాంగ్ చింగ్ పై ప్రకటిస్తున్నాడు.

అమెరికాలో అరువు కవుల బిల్లు విచారణ కమిటీలో ఆమోదం పొందినది.

అమెరికా జపాను విషయంలో చాలా పొరపాటు. అమెరికాపై యుద్ధం ప్రకటించవలెనని జపాను సంకల్పించలేదని చెప్పెను.

వాల్లామీద శత్రువు దాడి, ప్రతిఘటన జరుగు చున్నదని జర్మనీలోని ప్రభుత్వ వారి ప్రకటనలను బట్టి, మందు సంచు ప్రేలి, 6 గురు పోల్జన్లు, ఒక పోలుడు చని పోయినారు.

హిట్లరు అమెరికాను మందలించాడు. యుద్ధంలో జోక్యం కల్పించుకో వద్దన్నాడు. అథవా కల్పించుకున్నా, అన్నిటికీ సిద్ధమే నన్నాడు.

కర్నల్ డోనోవాన్ దేశదేశాలు తిరుగు తున్నాడు. విల్కీ యింగ్లండుకుపోయి వచ్చాడు వారి ఇంకుకూడా! బాల్కన్ దేశాల పర్యటన ముగించి ఇప్పుడు పాలస్తీనాలో వున్నాడు డోనోవాన్. యుద్ధంలో దిగేదానికి ముందు యుద్ధరంగములందు, యుద్ధరంగాలు కాబోయే ప్రదేశాల్లో, పరిస్థితులెట్లా వున్నవో పరీక్షించు కొంటెనని అమెరికా సంకల్పం కాబోలు!]

## అమెరికా

బ్రిటన్ పై త్వరలో జరుగబోవు భయంకర దండయాత్ర నెదుర్కొనడానికి అమెరికా సంపూర్ణ సహాయం అత్యవసరమని అమెరికా ప్రభుత్వం గుర్తించి, దానికి తగుసన్నాహం చేస్తున్నది అన్నా పోలీసులో హాలిఫాక్సు ప్రభువును కలుసు కొన్నప్పుడు నిరంతరంఅభివృద్ధిచెందే పారిశ్రామిక పరిణామ ప్రకారం వెంటవెంటనే బ్రిటనుకు అమెరికా సహాయం జేస్తుందని రూజువెల్టుహామీ యిచ్చినాడట. 'అరువు కవుల బిల్లు'ను అతి త్వరితంగా కాంగ్రెస్ చే ఆమోదిస్తానని, బిల్లు విచారణ కమిటీ ప్రెసిడెంట్ హాలిఫాక్సు ప్రభువుకు హామీ యిచ్చినాడట. అట్లా ఎవరుహామీ యిమ్మన్నారు? వాళ్లిద్దరికి సంభాషణ వివరాలు తెల్ప వలసిందని, ఇది అసాధారణమైన వ్యవహారమనీ సెనెటర్ డెర్క్సన్ కోపించాడు. బ్రిటన్ పై త్వరలోనే భయంకర దండయాత్రా సూచనలు కన్పిస్తున్నవని చెప్పతూ, అమెరికా నౌకా మంత్రి ఈ సంగతులు వెల్లడి చేశారు. 1. హిట్లరు బాంబులు బ్రిటిష్ ప్రజల మనోధైర్యాన్ని చెదరగొట్టలేకపోయినవి. అందువల్ల పౌరులుండే పట్నాలమీద దాడులు ఆపి, పారిశ్రామిక కేంద్రాలపై దాడిచేస్తే, హిట్లరు కొంతలాభం పొందుతున్నాడు. 2. ఈమధ్య హెచ్చింపబడిన జర్మనీ బలాన్ని ఎదుర్కొనడానికి బ్రిటన్ కు సరైన కాన్వాయిలేదు. 3. రేపు జరుగబోయే దండయాత్రలో విపరీతంగా విషవాయుప్రయోగం జర్మను చేయవచ్చు. న్యూయార్కులో వున్న బ్రిటిషు ప్రెటెసిడెంటుకూడా 60 రోజుల్లో దండయాత్రా ఉపద్రవం బ్రిటన్ మీదకు రావచ్చునని చెప్పినాడు. అమెరికా విదేశమంత్రి సమ్నర్ వెల్సు అభిప్రాయంలో అక్షరాజ్యాలు గెలిస్తే [illegible] ముఖ్యంగా, తర్వాత, విరోధిగా దాడి సాగిస్తాయి. తప్పకుండా ఈ ఉద్దేశ్యంలో బ్రిటిష్ ఓడితే మెక్సికోపై జర్మనీ దాడి చేస్తుంది. సెనెటర్ పై అభిప్రాయంలో అరువు కవుల [illegible] ఆమోదించబడితే మొత్తం ధనాన్ని అమెరికా కోసం ఖర్చుపెట్టవచ్చును.

# యుద్ధపురాణం

టుంది. ఫీల్డ్‌మార్షల్ ఉద్దేశ్యంలో అమెరికా నావికాబలం సేవలు చేస్తున్నట్టుంటుంది. బిల్లు అమెరికా ఆమోదిస్తే, ఇంతకూ సకాలంలో మనసహాయం బ్రిటనుకు చేరగలదా అని నా కడిగితే, చెప్పలేను అని వాక్సుమంత్రి సమాధానమిచ్చారు. పశ్చిమ బ్రిటిషుదీవులు, నౌకలు మన రక్షణకు ప్రాధాన్యమా అంటే, అవునని వాక్సు మంత్రిఅన్నాడు. విల్కీ తిరిగి అమెరికాకు వచ్చాడు. బిల్లుకమిటీఎదుట సాక్ష్యంఇవ్వడానికి. ఎట్టకేలకు బిల్లు కమిటీవారి ఆమోదంపొందింది. 200 కోట్ల డాలర్లకు (డాలరు_3రూపాయలు) అరువు మించకూడదని వచ్చినసవరణ ఒకటి వీగిపోయింది. బ్రిటన్ కు ఆహారపదార్థాలను అమెరికా ప్రభుత్వం ఒప్పుకుంటే, అక్కడుండే 30 డేనిష్ నౌకలు సప్లయికేస్తారు.

## కెనడా

బ్రిటిషు యుద్ధసన్నాహానికి అత్యంత సహాయకారిగా వుండేది ఆస్ట్రేలియా తర్వాత కెనడా దేశం. కొలది వారములలోగానే బ్రిటిష్ సామ్రాజ్యం అత్యంత ప్రమాదకరమగు పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుందని కెనడా ప్రధాని అంటున్నాడు. అందుకుగాను బ్రిటన్ సహాయార్థం తమ సన్నాహమేమంటే:- 1. ఇదివరలో పంపిన 25 విమానదళాలు గాక, ఇప్పుడు 175 యుద్ధనౌకలను 413 చేస్తారు. 2. 15 వేల నావికులను 27 వేలకు హెచ్చిస్తారు. 3. ప్రస్తుతం విమానశిక్షణ పొందే 36 వేలమంది సంఖ్య రెండింతలు చేస్తారు. 4. అమెరికా సప్లయిచేయలేని ఆహార పదార్థాలను కొన్నింటిని తాము బ్రిటన్ కు సప్లయిచేస్తారు.

## మధ్యధరా రంగంలో

యుద్ధమువట్టు మధ్యధరా సముద్రరంగంలో వున్నదిప్పుడు.

ఆఫ్రికారంగంలో:- ఇరిత్రియాలో బారెంటూ, అగోర్డాట్, రెండు కీలకస్థానాలు బ్రిటిషు వారివశమైనవి. 100 మైళ్ల అడ్డావ్యాప్తిలో చక్కగా బ్రిటిషుసైన్యానికి సప్లయి చేరుతున్నవి. జెర్నా పట్టుబడినది. దానికి పశ్చిమరంగంలో బ్రిటిషు సైన్యాలు ముందుకు వడుస్తున్నవి. లిబ్యా రంగంలో - సిసిలీదీవినుండి పోయి జర్మన్ విమానాలు ఉ. ఆఫ్రికాలో బెంగాజీపై బ్రిటిషు దాడిని అరికట్టడానికి సంకల్పించినవి. ప్రస్తుతం లిబ్యాలో విమానాశ్రయాలు బ్రిటిష్‌వారికి లేవు. దొరకడం కష్టం. పైకిపట్టుబడింది బ్రిటిషువారికి అబిస్సీనియాలో విప్లవం చెలరేగి, ఇటాలియన్ సేనలను, నిగస్ అధిపత్యాన దేశీయసైనికులు తరుముతున్నారట. ఆదేశంలో వారికి సహాయం చేయడంలో బ్రిటిషు ప్రభుత్వానికి ప్రతిఫలాపేక్ష ఏమీలేదని ప్రకటించబడినది.

## ఫ్రాన్సు

మంత్రివర్గంలో మళ్లీ లావల్ చేరాడు.హిట్లర్ ఒత్తిడివల్ల. పతే ఫ్రాన్సులో ఈమధ్య జర్మనీ కొత్తగా తెచ్చిన "ప్రజాపక్షం" గతిఏమిటో ఇప్పుడు? ముత్తానికి మంచి పేరున్న మంచే పేరు, హిట్లరు. ఇప్పటికీ లావల్ మళ్లీ మంత్రి పతే ఫ్రెంచినౌకలు జర్మన్లకు వినియోగపడవా? పడకపోతే లావల్ మంత్రివి ఏంప్రయోజనం? అసేది పెద్దప్రశ్నగా వున్నది. ఏమవుతుందో చూతాంగా!

ఈ నెలాఖరులో 200 మంది గల ఫ్రెంచి జాతీయసభ సమావేశమై, ప్రెసిడెంటు, వైస్ ప్రెసిడెంటు, సెక్రెటరీలను పెటేన్ సేనానిచే నియమింప చేసుకుంటుందట. దానికి సమావేశ ఆర్భాటం దేనికి?

## హిట్లరు బెదరింపు

హిట్లరు మళ్ళీ అమెరికాకు వార్నింగ్ ఇచ్చాడు - యుద్ధంలో దిగవద్దని. దిగినా మేము అన్నిటికి ముందుగానే సిద్ధంగానే వున్నాము. కాలహరణంచేయక, తీరిక ఉన్నప్పుడు సన్నాహం అంతా పూర్తి చేసుకున్నాము అనిచెప్పి, ఈ క్రింది విషయాలను వెలిబుచ్చాడాయన. 1. వేసవిలో సబ్ మెరీన్ యుద్ధం తీవ్రంచేస్తాము. 2. జర్మనీ ఓటమి ఎరుగదు. ఇదివరకు 1914 యుద్ధంలో నాయకుల వ్యక్తిగత చేతగానితనంవల్ల పొరపాటు జరిగింది; ఇప్పుడట్లాజరుగదు. 3. నాజీ పార్టీ డెమాక్రసీలో పుట్టి, పెరిగి, అందులోనే అధికారానికి వచ్చింది. జర్మన్ జాతే నాకు అధికారమిచ్చింది. 4. ఇటలీకి దురదృష్టవశాత్తు కొన్ని చోట్ల ఓటమివస్తే, బ్రిటిషువారు గెల్చినట్లా? అవాదం నాకర్థంకావడంలేదు. 5. బ్రిటన్‌వారి దుష్ప్రచారంవల్ల ఏమీ గడ్డకట్టదు. 6. మామీద దండువెడలడానికి బ్రహ్మాండసన్నాహం బ్రిటిషువారు చేస్తారటనే. కొంచెంముందుగా నాతో చెబితే. యూరపులో దానికి కావలసిన స్థలం ఖాళీచేయిస్తాను. 7. మేమున్న చోటనుంచి ఎవ్వరూ మమ్ములను కదిలించలేరు. ఈ విధంగా వ్యంగ్య ధోరణిలో కొంతసేపు ఉద్రేకంతో కొంతసేపు హిట్లరు ప్రసంగించాడు.

## ఇంగ్లండు

బ్రిటిషు యుద్ధవ్యయం కోసం వందకోట్లపౌన్లు అప్పు చేయబడుతున్నది. విచీ (ఫ్రాన్సు)లోని మిలిటరీ పరిశీలకుల అభిప్రాయ ప్రకారం ఫిబ్రవరి మొదటి వారంలో బ్రిటనుపై జర్మనుదాడి జరుగవచ్చు. పోర్ట్సుమత్‌లో చర్చిల్ ఉపన్యాసం చేసేప్పుడు ఒకతమాషా సంఘటన జరిగింది. మా జ్ఞాపకార్థం నాకేదైనా గుర్తునిమ్మని ఒక పౌరుడడిగితే, చర్చిల్ తను కాల్చే చుట్టను బహూకరించాడు. అమెరికానుండి వచ్చిన విల్కీగారు పారిశ్రామిక కేంద్రాలను, బాంబులవల్ల ధ్వంసమైన భవనాలను దర్శించి, ఐర్లండులో నౌకా ప్రదేశాలను దర్శించి అమెరికాకు తిరిగి వెళ్లుతూ, బ్రిటిషుప్రజల మనోధైర్యాన్ని కొనియాడినాడు. గతనెల 18 రాత్రులు లండన్ పైదాడిజరుగలేదు. లండన్ పైన 458 మార్లు విమానదాడి హెచ్చరికలు వినబడినవి. రాయల్ వైమానికులు జర్మనీ కేంద్రాలైన బ్రెమెన్, అమ్డెన్ రేవుల పైన దాడి సాగించారు. డచ్‌గయానా దీవినుండి 25 వేల పౌన్ల సహాయం ఇంగ్లండుకు లభించింది.

## బాల్కనురంగంలో

గ్రీకు విజయాలు అల్బేనియాలో తప్పడంలేదు గ్రీకు యుద్ధనౌకా విమానశాఖలకు ఆధిపత్యం కోరి తీసుకొంచాడు. క్రిస్మస్‌లో 3 ఇటలీ నౌకలను

—కొరవ 7-పేజీలో.


"భగవత్కృప అంగడిలో దొరికే కొనుబడి సరుకా"

"ఏమిటేవర్రి. సామిమ్మస్తే అమ్మవారు మనుష్యులకు కలిగే సంకటాలను నివర్తిచేస్తుంది! లేకపోతే చేయదూ!

"అమ్మవారికి డబ్బుకావాలా! ఆమె డబ్బుకోసే నిచురాలుకాదు. ముడుపులాగే లంచగొండికాదు. నిలువు దోపులాకించేసేదాచి కాదు. తిలవెంట్రుకలడిగే హీనురాలుకాదు.

"ముడుపులు, నిలువుదోపిళ్లు అమ్మవారంటూ పదిహేను శాహువుల్తో విలపెట్టివారేవారి విలాసాలకు ఏర్పాటుచేసుకున్నవి. డబ్బు లేకపోతే వారికి మకరకుండలాలు, సింహతలాటాలు, ఛత్రచామరాలు, బహుపరాకులు, పవలింపు సేవలు ఏలావస్తాయి.

"భగవత్కృప అంగడిలోదొరికే కొనుబడి సరుకువంటిదికాదు. విషయ వాంఛలనుత్యజించాలి. మనోజ్యోతి పరంజ్యోతిలో లీనమయ్యేటట్లు నిశ్చల భక్తితో భజించాలి. ఈశ్వరకృప అప్పుడే సులభసాధ్యము.

రోహిణీవారి నూతనసృష్టి

డైరెక్షన్: హెచ్. ఎం. రెడ్డి

సప్తతత్వార్థధామ

తెనాలిరామ

ఈ మాసములోనే మీపూరిలో దర్శనం చేస్తాను.

# రుమేనియా పరిస్థితులు

## 'ఐరన్ గార్డు'ల చరిత్ర

రుమేనియాలో 'ఐరన్ గార్డు'లవల్ల కల్గిన రాజకీయ అల్లకల్లోలాన్ని గురించిన వార్తలువిన్నాం. వాటిని అణచడానికి ప్రధాని అంటనెస్కూకు 5 రోజులు పట్టింది. ఎవరీ 'ఐరన్ గార్డు'లు? రుమేనియా రాజకీయాల్లో వీళ్లస్థానమెటువంటిది? ఈ సంగతులన్నీ ఇక్కడ విశదీకరింపబడినవి.

ఈ ఐరన్ గార్డుల చరిత్ర చదువుతుంటే జపానులోని 'బ్లాక్ డ్రాగన్ సొసైటీ' చరిత్ర జ్ఞాపకం వస్తుంది. రాజకీయ ప్రతిపక్ష నాయకుల కొందరిని హత్యగావించి, తిరుగుబాటు లేవదీయాలని ప్రయత్నించారని విన్నాము. ఎప్పుడు పుట్టిందీ సంస్థ? దాని కార్యక్రమమేమిటి? జాన్ గంథర్ ఇన్‌సైడ్ యూరప్‌లో వ్రాసిన మనోహరగాథ నుండి కొన్ని సంగతులు వింటే తెలుస్తుంది.

### 'ఐరన్‌గార్డు' ప్రారంభ చరిత్ర.

రాజనగరుకు రెండువీధులవతల బుకారెస్టు నగరంలో ఒకహోటల్లో ప్రతి సాయంత్రం, ఇద్దరు ముగ్గురు యువకులు, చక్కని దుస్తులు ధరించి 'టర్కిష్' కాఫీత్రాగుతూ, విప్లవాన్ని గూర్చి మాట్లాడుకుతూ వుండడం మీకు కన్పిస్తుంది. ఎవరు వీళ్లు? వీళే ఐరన్ గార్డ్‌లో సభ్యులు.

కార్నీలియో కాడ్రీనూ చేత 1927 లో ఈ సంస్థ స్థాపింపబడినది. ఈయన అసలు పేరు జెలిన్స్కీ. పోలండు జన్మస్థానం. రుమేనియాలో వుండిపోయినాడు గనక రుమేనియన్ నామధేయం ఆవేశమందు భక్తి వదిరి పోయింది.

మొదట ఈసంస్థకు 'మైకేల్ సురుబృదం' అని నామధేయమివ్వబడినది. ఒకవిధమైన జాతీయ ఫాసిస్టు తత్వంతో ఈసంస్థ కృషిచేయడం ప్రారంభించింది. యూదులంటే ఈసంస్థకు సరిరామూ గిట్టదు.

### 'గార్డు' ప్రచారం.

తెల్లని దుస్తులు ధరించి, చేతిలో క్రైస్తవ చిహ్నమైన క్రాస్‌తోగూడా కాగడా ధరించి పల్లెసీమలంతా తిరిగి రైతాంగంలో ప్రచారం గావించి, పట్నవాసాల్లో, విద్యార్థుల్లో సంచలనం రేకెత్తించి, దేశంలో 'ఐరన్ గార్డ్' సభ్యులు ఆందోళన లేవదీశారు. 2 లక్షలమంది సభ్యులు చేరారు ఈసంస్థలో.

### హత్యాకాండ.

బహిరంగంగా హింసా ప్రదర్శనంవల్ల సంస్థయొక్క భవిష్యత్తు గొప్పది కాగలదని నాయకుడైన కాడ్రీనూయొక్క నమ్మకం. అందువల్ల యూదులకు అనుకూలంగా వుండే జాసీనగర మేయర్‌ను కాల్చి, గాయ పరిచాడు.

జర్మనీలో హిట్లరు పైకివచ్చిన తర్వాత ఈ సంస్థకు ఎక్కువ బలంవచ్చింది. (అంతవరకు మని షికి మురదపుష్టి ఎట్లావుంటుందో అట్లావుండేది దానికి ఈసంస్థకుగల సంబంధం) ఎక్కడలేని రాజకీయ ప్రాముఖ్యం వచ్చింది సంస్థకు. ఈసంస్థ అధికారానికివస్తే ఫ్రాన్సు, ఇంగ్లండులతో సంబంధం త్రెంచుకుని జర్మనీతో రాజకీయ సంబంధం రుమేనియా కలుగజేసి కోవచ్చు. కెరోల్ రాజుగారి ప్రేయసి మాగ్దాలు లెపెస్కూను ఐరన్ గార్డులు ద్వేషిస్తారు. ఆమెయొక్క అధికారాన్ని అంతరింపచేయాలని వీరి సంకల్పం.

### 'గార్డ్'లో చీలిక

ఇట్లావుండగా ఒకనాడు ప్రధాని డ్యూకాను ఐరన్ గార్డు 'దుండగీండ్రు' కొందరు చంపేశారు.

ఈహత్య జరిగినతర్వాత 'గార్డ్'లో చీలిక కల్గింది. నికోలెస్టైల్ స్ట్రూ ఒక నాయకుడు బయలుదేరాడు. కాడ్రీనూవలె హత్యాకార్యక్రమాన్ని ఈయన సహించడు. శాసనవిరుద్ధంగానిమార్గాన మర్యాదపద్ధతిలో 'గార్డ్'ను నడిపించి, పలుకుబడిగల రాజకీయపార్టీగా చేయవలెనని ఆయన సంకల్పం. ఆయనవయస్సు 30 ఏండ్లు, గొప్ప ఆదర్శవాది, తనయందు నిశ్చలభక్తిగల కొందరు ముఖ్యులతో కలసి 'గార్డ్'ను నడిపించేవాడు.

1936 జూలైమాసంలో కాడ్రీనూ పక్షపాతి ఒకడు స్టెలెస్కూను చంపేశాడు.

మళ్లీ కాడ్రీనూ నక్షత్రం తిరిగింది. గార్డ్‌కు మళ్ళీ నాయకశిఖామణిఐనాడు. అలజడి మళ్ళీ ప్రారంభమైంది. తత్ఫలితంగా కొన్నాళ్లు యూదుల వ్యతిరేకి "గోగా" ప్రధానమంత్రి ఐనాడు. ఆయన తర్వాత మీరాన్ క్రిస్టియా ప్రధాని ఐనాడు. ఎంతైనా అల్లరి మితిమీరిపోయింది. స్వయంగా రాజే సర్వాధికారాలు వహించి దేశంలో "మార్షల్ లా" ప్రకటించాడు.

### కాడ్రీనూ హత్య

1938 లో కాడ్రీనూను అరెస్టుచేశారు. ఆయనతోగూడా 13 మంది గార్డ్ సభ్యులను నిర్బంధించారు. అందరినీ ఒక జైలునుండి ఇంకొక జైలుకు తీసుకపోతూవుంటే, తప్పించుక పోవడానికి ప్రయత్నిస్తే కాల్చివేయబడ్డారు అని ప్రభుత్వం ఒకప్రకటన గావించింది.

ఈవిధంగా ఐరన్ గార్డు చరిత్రలో కాడ్రీనూ అధ్యాయం సమాప్తి అయింది.

అప్పుడు అర్మాండ్ కాలినెస్కూ దేశరక్షణ మంత్రిగా వుండినాడు. కాడ్రీనూ అంతం గావింపబడినదానికి జవాబ్దారీఅంతా తననెత్తిపై వేసుకున్నాడు. ప్రధానమంత్రి ఐనాడు.

1939 లో ఐరన్ గార్డు సభ్యులచే హత్య గావింపబడి, కాడ్రీనూపోయినదారినే పోయినాడు.

### 'గార్డ్' యొక్క వుద్దేశాలు.

'ఐరన్ గార్డ్'లు అధికారానికివస్తే వివిధ రాజకీయ పార్టీలకు తావుండ దంటారు. లుపెస్కూను వదలిపెట్టే, రాజును రక్షిస్తారు. లేక పోతే ఆయన పోవలసిందే.

హిట్లరు వద్దనుండి మార్షల్ మాత్రం డబ్బు రాదంటారు వాళ్లు. బాల్కను రాజ్యాల్లో పైనుండి ఒక్క పైసాకూడా లేకుండా పనిచేసేది మాపార్టీ ఒక టేనని గర్వంగా చెప్పుకుంటారు. ఈసంగతివిని బెర్లిను నగరంలో గోబెల్సు ఆశ్చర్యపడినాడట. భేష్! అట్లావుండాలె, పట్టుదల అంటే అని సర్టిఫికేట్ యిచ్చాడట!

ఈమధ్య జాతీయ రైతుపార్టీకి, ఐరన్ గార్డుకు కలయికఏర్పడింది. జాతీయ రైతుపార్టీ నాయకుడు సుప్రసిద్ధమానూ. ఆయనవుద్దేశ్యం - ఐరన్ గార్డుకు తనపార్టీ ఆశయ సిద్ధికొరకై వినియోగించుకుంటున్నానని ఐరన్ గార్డు వుద్దేశం - మానూ మనకు రాజకీయంగా చన్నుగడులువేయ గల్గినవాడని. ఇంకా ఇతర పార్టీలు పెద్దపెద్ద వ్యక్తులు ఈకలయికలో చేరికఐనారు. మాగ్దాలు పెస్కూపైవుండే ద్వేషంవల్ల.

(మాగ్దాలుపెస్కూ ప్రెంచివనిత. కెరోలు రాజుకు ప్రేయసి. ఆమెకు ఎక్కడలేని అధికారం వచ్చింది దేశంలో. దేశంలో అనేకమందికి అది అయిష్టం.)

### అంటనేస్కూ అధికారంలో.

ఆకలయిక వల్లనే అంటనెస్కూ ప్రధాని కాగలిగినాడు. ఐరన్ గార్డులు సంకల్పించినట్లు దేశాన్ని రాజకీయంగా జర్మనీవైపు మళ్లించారు. కెరోల్ రాజుకు ఉద్వాసం జరిగింది.

కానిజర్మనీసైన్యంవచ్చి దేశంలోదిగేటప్పటికి ఐరన్ గార్డులలోని జాతీయత సహించలేక పోయింది.

*

రుమేనియాలోపండే ధాన్యంలో ఎక్కువ భాగం జర్మనీ కొంటుంది. అందువల్ల జర్మనీతో కలియడానికి రుమేనియా ఆతురత పడింది.

జర్మనీతో కలసి హంగరీమీద సాధిస్తామను కుంటే వల్లగాక, ట్రాన్సిల్వేనియా వదలుకోవలసి వచ్చింది. రైతువాణ్ఱుడైన మానూ ట్రాన్సిల్వేనియావాసి. అతను చాలా పట్టుదల పట్టినాడు. అప్రాంతం హంగరీకి వెళ్లగూడదని. కానిలాభం లేకపోయింది.

పైగా జర్మను సైన్య ఆక్రమణవల్ల ఐరన్ గార్డుయొక్క జాతీయప్రత్యేకత నశించియుండవచ్చు.

ఈకారణాలవల్ల అసంతృప్తి చెలరేగి, దానికి సమాధానం చెప్పడానికి అంటనెస్కూవల్ల గాక పోతే, ఆయన ప్రభుత్వంమీదనే తిరుగుబాటు లేచింది.

తిరుగుబాటుదాకా వచ్చినతర్వాత, తన్ను అధికారంలోకితెచ్చినవారే వీరు అని చింతించడానికి అవకాశంలేదు. అల్లరిఅణచి శాంతిని కాపాడవలసివచ్చింది.

దారినబోయే శనేశ్వరమా! యింటిదాకా రమ్మన్నట్లు అయింది. కొనుక్కొని తగాదా తెచ్చుకున్నట్లు!

# తెలుసుకోవడం మంచిది

—ధూర్జటి వెంకటసుబ్బారావు

దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో "నార్‌ఫోక్" అనే ద్వీపమున్నది. దాంట్లో 80 అడుగుల పొడవుగల్గిన చెట్లున్నవట.

★

క్లింటన్ వద్దవుండే "రాక్" కొలనులో ఒక ఎకరా వైశాల్యంగల్గిన ద్వీపము తేలుతూ వుంటుందట.

★

రంగులు 7 రకాలేగాదట. లక్షరకాలున్నాయని ఒక శాస్త్రజ్ఞుడంటాడు.

★

గత ఐరోపాసంగ్రామంలో చనిపోయినవారు 80,53,848. కనుపించనివారు 11,55,266.

★

కొలంబో 31 తేదీ రాత్రి ఒక తోకచుక్క కనబడ్డదట. వందలాదిప్రజలు చూచారట. నిన్న మొన్న తిరుచినాపల్లిలో, నెల్లూరులోకూడ కన పడ్డది.

★

మొట్టమొదట విమానం కనిపెట్టినవారు "రైటు" బ్రదర్సు.

★

ప్రపంచంలోకెల్లా పెద్దలైబ్రరీ రష్యాలోని "లెనిన్ లైబ్రరీ".

★

హిట్లరు డిక్టేటరు కాకపూర్వం రంగులువేయడం, సారాయి అమ్మకం చేస్తూవుండేవాడట.

---

# అవి - ఇవి

శరీరంలో ఇతర అవయవములతో పోలిస్తే పాదములు పరిశ్రమ ఎక్కువనియూ, ఇతర అవయవములకన్నా వాటినిమనం ఎక్కువ అశ్రద్ధతో చూస్తామనియూ ఒకాయన అంటాడు. నిజమే.

ప్రపంచంలో ప్రతిపిల్లవాడూ అంతే. ప్రొద్దస్తమం కష్టపడినా కూలోడికి గిట్టేది ఏ 4, 5 అణాలో. ఒళ్లుకదలకుండా ఇంట్లో కూర్చొని చిత్రాలుచేసి వేలువేలు ఎందరో మహానుభావులు సంపాదించుకోవడం లేదా?

★

ఉన్నిగుడ్డలు సాధారణంగా గొర్రెబొచ్చుతో తయారౌతవి అని అందరికీ తెలుసు. కాని, కుక్కబొచ్చుతోగూడా గుడ్డలు తయారుచేస్తారట. గత ఐరోపా సంగ్రామ సమయంలో స్కాటిష్‌వారు ఈపద్ధతికి మార్గదర్శకులట.

అక్కడ ఉన్నిగుడ్డలు మామూలు ఉన్నిగుడ్డ కన్నా ఎక్కువ వెచ్చదనమూ ఇస్తాయట, చవకగాను దొరకుతాయట.

★

ఆగాఖాన్ గారిని తెలియనివారుండరు సాధారణంగా వీరు చాలాభాగ్యవంతులు. ఇండియాకు చెందినవారే. ప్రస్తుతం యూరప్‌లో ఉన్నారువీరు.

1945 సంవత్సరంలో వీరికి షష్టిపూర్తి. అప్పుడువీరికి వజ్రతులాభారం జరిగించాలని పెద్దలు అనుకొంటున్నారట. ఇదివరకు వీరు స్వర్ణతులాభారం తూగారు.

వజ్రాలకు ఈనాడున్న ధరే ఆనాడుంటే 12 కోట్ల రూపాయలు విలువగల వజ్రాలు కావలసివస్తాయట ఈతులాభారానికి.

ఈవిషయంలో కొందరు పెద్దమనుష్యులు ఇలా సూచించారు.

"ఆగాఖాన్‌కు బంగారు, గుర్రపుపందెములు లేనిరపోషణ వీటి మూటిమీద మిక్కిలి శ్రద్ధ. కనుక ఆయనబరువుకు సరిపోయే పందెపుగుర్రాన్ని బంగారంతో చేయించి, దానికి వజ్రాలు అలంకరించి, దానితో తులాభారం తూచి, ఆ బంగారువజ్రాలగుర్రం వారికే కానుకగా ఇవ్వడం మంచిది".

"తనకాయుష్యం, తనకారోగ్యం" కావాలని సర్వదా స్మరించే శ్రీ శ్రీ ఆగాఖాన్‌గారి భక్తులకు ప్రపంచంలో తిండికి సైతము కష్టపడేవాళ్లు కొంతమంది ఉన్నారు అనేవిషయము ఇంకా తెలియలేదే! భేష్!! ఇలాంటి మహనీయులుండబట్టే ప్రపంచంలో దరిద్రదేవత అవిచ్ఛిన్నంగా నగ్నతాండవం చేస్తోంది.

★

పిల్లలను బడికి పంపడానికి స్పెషల్‌గా ఒక ట్రెయిను! స్త్రీలతో సరససల్లాపాలాడ్డానికి ఒక స్పెషల్ కారు. ఎవరికి? భారత సంస్థానాధిపతులలో ఒకరైన గైక్వార్ ఆఫ్ బరోడావారికి.

గైక్వార్ బిడ్డలను ఇంటివద్దనుండి రాణ్మందిరావరణంలో నున్న మోతీబాగ్ రాకుమార విద్యాలయానికి తీసికొని పోడానికిగా ఒక స్పెషల్ ట్రెయినా? దానిఖరీదు 60,000 రూపాయలా? దానికి రెండుపెట్టెలు,- ఒక్కొక్క పెట్టె 3 అడుగుల వెడల్పు; 12 అడుగుల పొడవు. 4 అడుగుల ఎత్తు గల ఒకచిన్న స్టీం ఎంజిన్ ఈ పెట్టెలను లాగుతుందట.

ఈ రాజుగారికే స్త్రీలతో సరససల్లాపాలాడడానికిగా ఒక స్పెషల్ కారున్నదట.

# కథ: గురప్ప

(ధరణికోట శ్రీరాం.)

అదుగో! అక్కడ నిలుచుకొనున్నాడు చూడా రా! భారీమనిషి! పడియుచేసిన మీసాలూ! ఆ! అవును ఆచేప మెద్దు నానుకొని నిలుచుకొన్నమనిషి! ఆయనపేరే గురప్ప! ఆయన పేరు చెప్పితే యీ వైపు గ్రామాలంతా హడల్! గ్రామమంటే యెరుగుదురా? కాదు. అసలు మా గ్రామం జమీందారీ. చెబుతున్నాను గా, ఎందుకంతె అనుకున్నా! అతను సామాన్యుడైనా గుండెకాయ్యా కూడా లేనివాడే. అయితే మా జమీందారు అయన్ను చూస్తే గడగడ వణుకుతాడు. పోలీసువాండ్ల గుండె లాగిపోతాయి. ఆయన గాలిపోకి తే! అయితే మాగ్రామం ఆధర్మానికి పోయే మానవుడుకాడు!

గురప్పకు, వెంకటరెడ్డికి, వున్న వైరానికి కారణం లేకపోలేదు.

వరహారెడ్డి, అంటే మా లేటు జమీందారు గారు, బ్రతికివున్నప్పుడే వెంకటరెడ్డి మద్రాసులో బి. ఏ. ప్యాసైనాడు. అప్పుడుచూస్తే అసలు గిట్టనే గిట్టదతనికి. సంవత్సరానికొకసారో, రెండుసార్లో మా గ్రామానికి వచ్చి మరునాటికల్లా ప్రయాణమై పొయ్యేవాడు. వరహారెడ్డిగారి ధర్మపత్నివు, పాపం! కొడుకు తన్ను పెళ్లికొడుకై కన్నుంటేనే కోర్చుకుని తెలుసు నూరు రూపాయలందించేవారనని కొన్నాళ్ళు వున్నా. చివరకు మా రెడ్డిగారికి టైఫాయిడు జ్వరం వచ్చి ప్రాణం పోతున్నప్పుడే సమయంలోకూడా వచ్చి చూడనివాడుకాడు వెంకటరెడ్డి! కమలమ్మ, అంటే రెడ్డిగారి భార్య, కుమిలిపోయింది. పాపం! కన్నకొడుకీలా ప్రవర్తిస్తుంటే యే తల్లికడుపైనా దహించుకోపోదూ! రెడ్డిగారు చనిపోయిన రెండోరోజే రెండు సీమకుక్కలను క్రొత్తకారులో వేసుకుని నాటు బూటులతో మేడదర్వాజాముందుగ దిగాడు వెంకటరెడ్డి, మా క్రొత్త జమీందారు. అంతకుముందు కండ్లనీరుగారుస్తూ భర్తని తలుచుకొని దుఃఖిస్తున్న, కమలమ్మగారు, కొడుకు వాలకాన్ని, హంగును చూచి కండ్లు తుడుచుకుంది. అతని ముందర భర్తనుస్మరించడం, రెడ్డిగారి ఆత్మ నాతడు పీల్చేగాలి అనినంత మాత్రంలోకి అహ్వానించడం పాపకార్యంగా తోచిందా యిల్లాలికి. నాకుమాత్రం తప్పిందికాదు. ఎదురుగాపోయి అబ్బాయిగారిని ఆహ్వానించి, మాటిమాటికి రెడ్డిగారి ప్రస్తావన చేశాను. నా మాట లాయన చెవులో దూరితేనా! ఒక చేతులో చిన్న బొమ్మకుక్కను పట్టుకొని, మెట్లమీద నిలుచున్నాడు. క్రొత్తకారు రాగానే గ్రామంలో వాండ్లందరు మోట్టాలికొచ్చి దానిచుట్టూ మూగారు. గురప్ప నీళ్ళబుంగను భుజంమీద పెట్టుకొని కారు దగ్గరగా ఆగి చిన్నరెడ్డిని చూస్తూ నిలుచున్నాడు. గురప్పను తెలిసేదంతె లాగా చిన్నరెడ్డికే, మా గ్రామంలో గురప్పవచ్చి చేరి పది సంవత్సరాలైయుంది. ఇంతకాలమూ అబ్బాయిగారు పట్నంలో వుండిరి. అయినా గురప్ప పేరు నెప్పుడైనా బాగా తెలుసు వినికిడివల్ల, అతనికి.

వెంకటరెడ్డి కారుదిగుచున్నట్టూ మాగుండే గుంపును గుర్తుంచుకుచూచి "కారు మాడకేడటోయ్, దూరంగా! వదనండి యిక్కడనుంచి" అని గద్దించాడు. కారులోవుండే పెద్దబొమ్మకుక్క వారి దూరిగా బెయ్యన మొరిగింది. గురప్పమాత్రం కదలకుండా అలాగే చూస్తూ నిలుచున్నాడు, ఆ కుక్కలు వాడి మాటించే ఘటంకాదు గాబట్టి.

"ఒరే, ఆబుంగ క్రింద దించి, కారులో పెట్టెలెత్తుకొచ్చి యింట్లో చేర్చు" అన్నాడు రెడ్డి, గురప్పను ఉద్దేశించి. గురప్ప కదలలేదు; మాట్లాడలేదు, బుంగదించనులేదు. నేను రెడ్డిని వారించబోయేలోపలనే "అట్లా చూస్తావేమోయ్! వినబడలేదు! చెప్పింది!" అన్నాడు రెడ్డి.

"ఒరే రెడ్డి! యిప్పుడన్నమాట లింకోమారను!" రెడ్డికి నమ్మకం కుదిరింది యితను గురప్పే అయి వుండవచ్చని. "జాగ్రత్త! నోటిలో మాట్లాటం నేర్చుకో" అంటూ కదలిపోయినాడు గురప్ప.

"సుబ్బన్నా! ఎవరోయ్ వాడు?"

"ఆయనపేరు గురప్ప."

*

రెండురోజులయినతర్వాత గ్రామంలో అంతా గలాటా అయిపోయింది.

నేను గుంటూరు పోయివుండటంచేత ఆగొడవంతా నాకర్థమైందికాదు. రచ్చలమీద, రోడ్డుమీద, గుంపులు గుంపులుగా చేరి. గుసగుసలాడుకుంటున్నారు రైతులు. బావిదగ్గర ఆడవాండ్లు గడ్డమీద చేతులు పెట్టుకొని ఏమిటో మాట్లాడుకుంటూ నన్ను చూచి, విరమించారు. ఏమిటో వ్యవహారంజరిగుంటుందనుకుంటూ గడపెక్కాను. కనకం పెసలు విసురుకుంటూ లేచి కాళ్లుగడుక్కోటానికి నీళ్ళందిచ్చింది. ఈజీకుర్చీమీద కూర్చుని బడలిక తీర్చుకుండేలోపలనే వంటయింట్లోనుంచి ఫలహారానికి పిలుపువచ్చింది.

పడలుపకలు తినుతూంటే కనకం కథ మొదలెట్టింది. "ఇదో చూశారు! నిన్న సాయంత్రమేంజరిగిందో తెలుసా!" "నాకెలా తెలుస్తాయి నిన్నజరిగిన విషయాలు?"

"మీ రెడ్డిగారేం చేశారనుకున్నారేం!"

"ఏంచేశాడేంటి?"

"గురప్ప కూతురు గడ్డిబుట్టెత్తుకొని కాలిబాటన వస్తుంటే దానిచేయి బట్టుకున్నాట్ట!"

"ఆ!!" చప్పున నా మెదడులో తిరిగే చక్రాలాగి పోయినాయి. అప్రయత్నంగా "నిజంగానా?" అన్నాను.

"అబద్ధం చెప్పే ఖర్మేం పట్టిందినాకు?"

"అయితే!"

"అయితేలేదు, యింకే గియితేలేదు! అది యింటికివచ్చి గురప్పతో చెప్పేసింది!"

"గురప్పకూడా తెలిసిందా?"

"గ్రామానికంతటికీ తెలుసు. యెంతజమీందారైతేమాత్రం, పట్టు మర్యాదా, గౌరవాగౌరవాలు వుండక్కర్లేదూ!"

నేను గబగబ లేచిపోయి చేయికడుక్కొని వెంకటరెడ్డికి గురప్ప వున్నాడేమోనని చూస్తున్నాను.

కొంచెంసేపటికల్లా గురప్పవచ్చి నాకెదురుగా అరుగుమీద కూర్చున్నాడు.

"గురప్పా!"

మాట్లాడాడుకాడు.

"గురప్పా! కనకం ఏమిటో చెప్పింది. నిజమేనా?"

"ఔ! వాడికి కండ్లు నెత్తికెక్కేటట్లున్నాయి సుబ్బన్నగారూ, వాడినియీపాటికే......"

"గురప్ప! నీవీ విషయంలో తొందరపడవద్దు. ఆవిషయంలో నామాటవిను. నేను రెడ్డితో కలిసి మాట్లాడి నిన్ను క్షమాపణకోరేట్టు చేస్తాను.

"సుబ్బన్నగారూ! మీరు వస్తారని అమ్మ చెబితే యింతవరకు ఓపికపట్టి వున్నాను. లేకపోతే యీపాటికే......"

"గురప్ప! నీవు సాయంత్రం వచ్చి నాతో మాట్లాడు!" సాయంత్రంలోపల యేలాంటి విచిత్ర సంఘటనలు జరగేది నాకు తెలేదు! వెంటనే నేను చొక్కా వేసుకొని జమీందారుగారి యింటికి పోయినాను. వెంకటరెడ్డి ఇంగ్లీషు నవల చదువుకుంటూ, హాలులో కూర్చొనివున్నాడు. చాకలిదివచ్చి "మిమ్మల్ని, అమ్మగారు వచ్చి మాట్లాడిపొమ్మన్నారు." "పోయేలోపల" అనినా చెవులో వూదింది.

నన్నుచూచి పుస్తకం మూసేశాడు రెడ్డి.

"సుబ్బన్నా యీ గురప్ప మనకివ్వాలసిన శిస్తు కట్టాడా?" అనిఅడుగుతూ రెడ్డి మనస్సులోవుంచి పుస్తకం చదువుకున్నట్లుగా నటిస్తున్నాడు!

"ఇంకా కట్టలేదు"

"ఎంతకట్టాలిసుంటుంది"

"ముప్పైఅరు రూపాయలదాకా వుంటుంది సుమారు"

"వెంటనే అతని కుప్పలు జప్తుచేయించు. ఇంతకాలం యెందుకు వసూలుచేశావుగావు!"

"గురప్ప చాలాపేదరైతు, నాయనగారి కాలంలోకూడా కొంచెం ఆలశ్యంగా శిస్తుచెల్లించడం మామూలు"

"సుబ్బన్నా! యిది నాయనగారి ప్రభుత్వంగాదు. పైసాలతోకూడా యికె మూడుదినాల్లో వసూలు కావాల తెలిసిందా!"

నేను మాట్లాడకుండా నిలుచున్నాను. ఇంక నేను వచ్చినవిషయం ప్రస్తావన చేయటమే ముంది! కొంచెం ధైర్యం చేసుకొని యీలా అన్నాను.

"అబ్బాయిగారు!"

రెడ్డి తలెత్తి చూచాడు.

"గ్రామంలో అంతా చాలా ఆందోళనగా వుంది. నిన్న..."

"నీవావిషయం నాతో చెప్పనవసరంలేదు."

"గురప్ప నేలాగైనా తృప్తిపరిస్తే బాగుంటుంది. అతన్ని పిలిపించి యేదో పొరబాటు జరిగిందని..." "నీవీదినం నుంచి యిక్కడ పని చేయనవసరంలేదు. యీదినందాకా రావాలిసిన జీతం తీసుకొని నౌకరిలోంచి తొలగిపో"

"మంచిదే! అయితే నేచెప్పే విషయంమాత్రం మాలోచించుకో! గురప్ప నాగుపామునంటివాడు. వాడితో వైరం పెట్టుకున్నావంటే నాగుపాముతో చెలగాటలాడుతున్నావనుకో! నా నౌకరి పోయిందని నా కంతమాత్రం చింతలేదు. నీలాటి వాడి కొలువు కొలిచేదానికన్నా నెమ్మదిగా సేద్యం చేసుకొని తినితే చాలా గౌరవంగా వుంటుంది. ఇంకొకమారు చెబుతున్నాను. గౌరవంగా గురప్పను పిలిపించి క్షమాపణ వేడుకో"

"అరే! ఎవర్రా అక్కడ. ఈముసల్ని బైటికి గెంటి గేటు మూసేయ్."

"అవసరంలేదు, వెళుతున్నా! నీవు నీపనికిపో! నేను పోతున్నాను. నేను చెప్పేమాటలు జ్ఞాపకముంచుకో. నీవెంత జమీందారువైనా యీ గ్రామంలో ఆడవాండ్లమానాలమీద నీకధికారం లేదు. నీలాటివాడికి నీకా అధికారం కలుగకే యుండు. బాగుపడాలనుకుంటే, సన్మార్గాన ప్రవర్తించ దీర్మానించుకో. ఇప్పటికి మించిపోయిందిలేదు."

కమలమ్మ మేడమీద వాపపడుచుకొని కూర్చొనివుంది.

"కూర్చో సుబ్బన్నా! ఎన్నడొచ్చావూరినుండి?"

"గంట ముందర"

"సుబ్బన్నా! జరిగిందంతా విన్నావా?"

"ఆ! విన్నాను"

"సుబ్బన్నా! నాకు తలెత్తటానికి కష్టంగా వుంది. యెంతో గౌరవంగా బ్రతికిన యీవంశానికి కీలాంటి అప్రతిష్ట కలిగే గీత వుండినాటికి. గ్రామంలో రైతులందరు ఏమనుకుంటున్నారో! నేను అబ్బాయి తరపున క్షమించమన్నానని చెప్పి, యీ రెండువందలరూపాయలు గురప్పకిచ్చి, యీ విషయాన్నేలాగైనా మాపు చేశావంటే, మీ పెద్దరెడ్డి గౌరవం కాపాడినవాడివౌతావు!"

"ఉపయోగంలేదు, అయినా ప్రయత్నం చేస్తాను. అంటూ మేడదిగి యింటికి పోయినాను.

"కనకం! వ్యవహారం పూర్తిగా చెడిపోయింది! అక్కడ నిలుచుకుందవరు?- కేమమ్మ? జనికమ్మా? కండ్లనీరు పెట్టుకుని యేం లాభం! వాడిచెయ్యి పడిపోకుండా వుంటుందా!"

"అ...న్న...య్యా! యీవూళ్ళో గౌరవంగా బ్రతికే దానికే వీలుండేట్టులేదు"

"అమ్మాయీ! అందరికీ అలాగే అనిపిస్తున్నది. అయితే యీలాంటి ద్రోహాలను చేసినవాణ్ణి దేవుడుమాత్రం సహిస్తాడా! నీవు యీవిషయానికి గాను కుమిలి పోవాలిసిన అవసరంలేదు."

## 2

ఆదినం రాత్రే తెలిసిపోయింది. రైతులందరికీ నాకుజరిగిన గౌరవాలు వరసను చెప్పివుంటాడు! రచ్చదగ్గర అందరు గుట్టగాచేరి గుసగుసలాట్టం మొదలెట్టారు. భోజనం తరువాత రచ్చదాకా రమ్మని నాకుకబురొచ్చింది. మామూలు ప్రకారంగా తాంబూలం వేసుకుంటూ వెళ్లాను. పెద్దరెడ్లంతా చేరివున్నారక్కడ.

"సుబ్బన్నగారు! వ్యవహారాలన్ని తారుమారైపోతున్నాయి. ఒకవిషయం తెలిసింది నిజమేనా"

మీరందరు నావిషయాన్ని గురించి దుఃఖించాలిసిన అవసరంలేదు. రెడ్డివాలా చిన్నవాడు అతన్ని దూషించి ప్రయోగంలేదు. అతని మనస్సును దారితెన్నులేని డొంకల్లోకి త్రిప్పిన విద్యననుకోవాలి. కమలమ్మగారి కడుపెల్లా దహించుకుని పోతున్నాదో మీకు తెలిస్తే చిన్న రెడ్డిమీద మీకు క్రోధానికి బదులు పశ్చాత్తాపం గలుగుతుంది. గురప్ప! గురప్ప! ఏడీ గురప్ప!"

"గురప్పా!...గురప్పెక్కడికి పోయినాడా?" నాకు ఆశ్చర్యమేసింది. పదినిమిషాల ముందర బండి నగమీద కూర్చొనుండగా చూచాను. ఇంతలో యెక్కడికెళ్లాడు నిన్నటినుంచి పగ్గాలతో పట్టినట్లుందతనికి. కూతురుకి జరిగిన పరాభవంతోపాటు, నాకు జరిగిన అగౌరవం అతన్ని పిచ్చివాణ్ణి చేసుంటుందేమో! అక్కడినుంచి వెంటనే గురప్ప యింటికెళ్లాను. కేమమ్మ, సాయంత్రంనుంచి యింటికే రాలేదన్నాయ్యా భోజనంకూడా చేయలేదీదినం ఇంతవరకు అనింది. నాకు భయమేసింది. యీపదినిమిషాల్లో రెడ్డిగారి యింట్లో యేమైన జరిగివుండొచ్చు. ఒక్క పరుగున రెడ్డిగారి యింటికి పోయినాను.

ఇనుపగేటు వైట మూసివుంది. గొలుసులు బిగించి గొళ్ళెంపై తాళం వేశారు. మామూలుగా కారం, కుక్క అమితంగా మొరుగుతూంది. ఆ మొరుగులు కోపస్థానంతోబాటు, బాధకూడా మిళితమైవున్నట్లు నాకుతోచింది. నేను వెంటనే ప్రహారీగోడను యెక్కి తోటలోకి దుమికాను. కుక్క మొరుగుతూండేవైపు పరుగెత్తాను.

—తరువాయి 9 పేజీలో.

# జార్జి బెర్నార్డ్ షా-

4

మానసికతత్వ పరీక్షచేసి, ఎన్నికల్లో పోటీకి నిల్చే అభ్యర్థుల అర్హతానర్హతలను నిర్ణయించే యంత్రం వైద్యప్రపంచం కనిపెట్టినంతవరకూ, మన గవర్నమెంటును మనమెట్లా సాగించుకోవలెననే ప్రశ్నకు ఈవారములో బెర్నార్డుషా సమాధానం చెప్తానన్నాడు. చెప్తాడు వినండి.

మనలను పరిపాలించడానికి ఒకవ్యక్తి యొక్క సామర్థ్యాన్ని కొల్చేశక్తి మనవద్ద లేనప్పుడు, మనమేంచేయాలె? ఉన్నంతలోనే ఉత్తమమైన పద్ధతిని అవలంబించవలె. ఇప్పటికాల పరిస్థితులకు పాతపద్ధతులు పనికిరావు. జూలియస్ సీజర్ నాటి నావ ఆధునిక అట్లాంటిక్ సముద్రనావను పోలగలదా? దానివల్ల ఇప్పుడేం లాభముంటుంది? ఆదేవిధంగా అనవసరంగా పరిపాలనకు అడ్డంకులు కల్గించే బాదరబందీ వ్యవహారమంతా తొలగిపోవాలె.

ఒక నిర్ణీతమైన దృక్పథం ప్రకారం పరిపాలన జరుగవలె.

బెర్నార్డ్ షా చెప్పిన పైమాటలయొక్క అంతరార్థం తెలియవలెనంటే, పార్లమెంటరీ విధానంలోవుండే విచిత్రమైన పార్టీ పద్ధతిని పరికించవలెను. కొంతమందిని పరిపాలన చేయడానికి వాళ్లకు వ్యతిరేకంగా అజ్ఞానవాళ్లు వేయడానికి మరికొంతమందిని పార్లమెంటుకు పంపిస్తాం. అట్లాకాకుండా గవర్నమెంటు చేసే పనులేమిటివి? వాటిని చేయడానికి చేయించడానికి ఎవరికి అర్హతలున్నవి? అటువంటి వాళ్లను వాటినిర్వాహణకు నియోగించే పద్ధతి బాగా వుంటుందని బెర్నార్డ్ షా అభిప్రాయం. ఆభావాన్నే ఇంకా ఇట్లా విపులీకరిస్తున్నాడు.

చిన్నచిన్న మునిసిపాలిటీ ప్రాంతాలన్నీ ఒకే పెద్దపరిపాలనాప్రాంతంగా మారిపోవాలె. బ్రిటిష్ సమాఖ్య వ్యవహారాలు, అంతర్జాతీయ వ్యవహారాలు ఫెడరల్ పద్ధతిలో నడుపబడవలె. పని ప్రధానం.

అన్నిటికన్నా ముఖ్యమైన విషయం ఒకటున్నది. మనం ఎన్నిమార్పులుచేసినా, ప్రజల మానసికప్రవృత్తిలో సంస్కరణ కలిగితేగాని పరిపాలన రమ్యంగా వుండదు.

విద్యవల్ల ఆప్రవృత్తి సంస్కరింపబడవలె. ఇంగ్లండులో మనం దానికేమీ ఎక్కువశ్రద్ధ వహించడంలేదు. ఇతర దేశాల్లోకూడా ఏమంతశ్రద్ధ ఈ విషయంలో వున్నట్లు కన్పించదు. ఒక్క రష్యా దేశంలోమటుకు ఆపని అతిశ్రద్ధగా చేస్తున్నారు.

విద్యవిషయంలో బెర్నార్డుషా చెప్పింది చాలా ప్రాముఖ్యమైన విషయం. విద్య అనేది ప్రభుత్వ ప్రచారానికి ఒక సాధనంగా మారిపోయింది. ప్రచారం అబద్ధం అనేవి రెండూ యించుమించు పర్యాయ పదాలుగా కూడా పరిగణింప బడుతున్నవి.

నిజానికి విద్యవిషయంలో సోవియట్ రష్యా పొందినంత అభివృద్ధి మరేదేశము పొందలేదని చెప్పవచ్చు. నాటికి 10 మంది చదువరాని వారుండే స్థితి దగ్గరనుంచి నాటికి నూరుమంది చదువుకోగలిగే స్థితికి దేశంవచ్చింది.

చదువుఅంటే కేవలం అక్షరాల, అంకెల చదువుగాదు. లోకజ్ఞానం, దేశపరిస్థితి యొక్క పరీక్ష, ఆదర్శవాదం, సైంటిఫిక్ దృక్పథం- ఇవన్నీ చదువరికి అలవడడానికి అవకాశం కలిగే చదువు.

అక్కడ సైనికులకుకూడ ప్రత్యేక రాజకీయ పాఠాలు చెప్పి తర్ఫీదు చేయుస్తారు. సైనికులు కేవల ప్రభుత్వసాధనాలుగా గాక, సాంఘిక భాగస్వాములుగా, సాంఘిక అస్తిత్వరక్షకులుగా పరిగణింపబడుతారు. ప్రభుత్వంయొక్క సిద్ధాంతాన్ని ఆదర్శవాదాన్ని సైనికులు అర్థంచేసుకుని, దాన్ని రక్షించుకు నేటట్లు చేస్తారు.

అన్నిటికన్నా ముఖ్యవిషయం సమాజానికి నాశనకరమైన, విధ్వంసకరమైన ఆయుధాగారాల ఉనికి. బెర్నార్డుషా అభిప్రాయంలో మన రాజకీయాల మీద ఇవి బ్రతుకుతున్నవి. వాటి యజమాన్లు కోటీశ్వరులు కోట్ల రాసులు పెంచుకుంటున్నారు. మద్యపానాలు తయారుచేసి వ్యాపారంచేసి లాభించే గొప్పవారు మతసంస్థలకు విరాళములుగా ధనమిచ్చి తమ అవినీతిని కప్పుచ్చుకుంటారు. ప్రాణముల మీద బ్రతుకుతెరువు సర్జన్లకు. ఒక దేవిస్ బాగుపడడానికి వందమంది లజారస్‌లు ఆహుతిగావాలె. ఏమిటీ పాడుగోల? అని బెర్నార్డుషా ప్రశ్నవేసి అంతకి అదుగో ఆ కాపిటలిజం (పెట్టుబడివిధానం) కారణమని బెర్నార్డుషా వాదిస్తాడు.

ఇంగ్లండులో సమిష్టివిధానం ఇదివరకే అమల్లో వున్నంతవరకుదాన్ని అభినందిస్తాడు షా. ఇంకా దేశంలోవుండే ముఖ్యమైన పరిశ్రమలను ప్రైవేట్ వ్యక్తులచేతుల్లో వుంచకూడదంటాడు. దానికి ఆయన చెప్పే కారణాలివి.

పెట్టుబడి విధానం మొదటిరోజుల్లో పెట్టుబడిదార్లు విచ్చలవిడిగా మానవత్వాన్ని నిర్మూలంచేస్తూ, తమస్వంత లాభంకోసం కృషిచేసేవారు అప్పుడు ప్రభుత్వంకొన్ని శాసనాలచేసి, పనివార్ల పనిగంటలు, సెలవులు పనిచేసే స్థలస్థితిగతులు వగైరాల గురించి రెగ్యులేట్ చేయవలసివచ్చింది. అదీగాక ఇంగ్లాండు భూస్వాములపార్టీ, సర్దారు ప్రముఖులపార్టీ, పరస్పరం కలహించుకొని, కార్మిక శాసనాలు ఏర్పడడానికి మార్గంచూపినారు. ప్రభుత్వం శాసనాలు చేసింది.

కనక సాంఘిక జీవనానికి ఆధారమైన ముఖ్యమైన పరిశ్రమలను ప్రభుత్వం ఆజమాయిషీక్రింద నడుపవలసిందనే వాదన సమంజసమైనదే గదా!

వచ్చేవారంలో 'పెండ్లి'మీద బెర్నార్డుషా అభిప్రాయాలు వింటాం.

# ఇండియాలో బ్రిటిష్ స్వార్థాలు

రచయిత:
-అశోక మెహతా.

ఇండియా పరిశ్రమలకు ప్రభుత్వం రక్షణయివ్వడం కొంత ప్రారంభించే టప్పటికి ఆలాభాన్నికూడా తామే పొందడానికి, బ్రిటిష్ పెట్టుబడి పన్నిన పన్నాగం యిదివరలో చూచినాము. తర్వాతికథ వినండి.

1925 లో ఢిల్లీలోని కేంద్ర శాసనసభలో ఇనుము ఉక్కు పరిశ్రమకు రక్షణయివ్వవలసి వచ్చింది. బ్రిటిష్ పెట్టుబడిదార్ల పన్నాగాన్ని పసికట్టి, భారతజాతీయ శాసనసభ్యులు ప్రభుత్వరక్షణ పొందదగినపరిశ్రమకు కొన్ని సూత్రాలను నిర్ణయించారు. ఒకటి. కంపెనీ డైరెక్టర్లు, భాగస్వాములు మెజారిటీ భారతీయులుగా వుండవలె. పారిశ్రామిక తర్ఫీదు పొందడానికి భారతీయులకే అవకాశాలు కల్పింపబడవలెను.

ఈవిధంగా టాటాకంపెనీకి 1924-27 సం॥ల మధ్య రూ 2 కోట్లు విరాళంగానూ, సుంకముల తగ్గింపుద్వారా రూ. 1 కోటి 50 లక్షలు లాభం వచ్చింది.

ఈరక్షణ పద్ధతి బ్రిటిషు పెట్టుబడిదార్లకు లాభించక పోవడంవల్ల, 1927 లో ప్రభుత్వం పద్ధతి మార్చివేసింది... అప్పటినుండీ భారతీయ పరిశ్రమలతోబాటుగానూ, ఒకప్పుడు వాటికంటె ఎక్కువగానూ, ఇండియాలోని బ్రిటిష్ పరిశ్రమలకు ప్రభుత్వరక్షణ కల్గుతూవచ్చింది...

ఇంపీరియల్ ప్రిఫరెన్స్ అనేపద్ధతి అమల్లోకి వచ్చినతర్వాత బ్రిటిష్ కంపెనీలు తమ బ్రాంచీలను ఇక్కడ రిజిస్టరైనట్లు ప్రకటించడం ప్రారంభించారు. సబ్బులకంపెనీ లీవర్ బ్రదర్స్, రబ్బర్ కంపెనీ డన్లప్, ఇంపీరియల్ కెమికల్స్- వీటన్నిటికి ఇండియాలో బ్రాంచీలున్నవి. ఈ భారతీయేతర కంపెనీలు ఇప్పుడు అగ్గిపెట్టెలు, బూట్సులు, చెప్పులు, రబ్బరు, కెమికల్స్, విరివిగా ఉత్పత్తిచేస్తూ, స్వదేశీ కంపెనీలను అధోగతికి పంపిస్తున్నవి.

"ఇండియా లిమిటెడ్" అనేవారి మహాబాధాకరమైనది.

●

అందుకనే భారత జాతీయకాంగ్రెస్ సంస్థ కార్యవర్గం ఇట్లా తీర్మానించింది:—

కంపెనీయొక్క కంట్రోల్, డైరెక్టర్స్, మానేజిమెంట్ ఈమూడు భారతీయుల చేతుల్లో వుంటేనేగాని అది స్వదేశీకంపెనీ కాదని కార్యవర్గంవారి అభిప్రాయం. ఇండియా ప్రాకృతిక సంపదను వినియోగించుకొని లాభం పొందవలచుకొన్న విదేశీయ సామ్రాజ్య కంపెనీల నిమిత్తమే ఇండియాలో పరిశ్రమాభివృద్ధి కల్గే పక్షంలో అటువంటి పరిశ్రామిక ప్రయత్నం ఇంకా కొంతకాలం ఆలస్యమైనా ఇండియాకు మేలే కావచ్చునని మా అభిప్రాయం.

ఈసవాల్ ను బ్రిటిష్ కంపెనీలు రెండు విధాలుగా ఎదుర్కొనడానికి ప్రయత్నించినవి.

మొదటిది: 1935 ఇండియా గవర్నమెంట్ చట్టప్రకారం ఈకంపెనీల స్థితి బందోబస్తు చేయబడినది. శాసనసభల్లో, అత్యల్పమైన సంఖ్యాబలమైన బ్రిటిష్‌వారికి అత్యధికమైన రీతిగా ప్రాతినిధ్యం యివ్వబడినది.

నియోజకవర్గపు ఏర్పాటులలో ఎన్నికపట్టిక నిర్ణయంలో మంత్రాంగంచేసి, బెంగాల్లోనూ, అస్సాంలోనూ రాష్ట్రప్రభుత్వ నిర్మాణంలో ముఖ్యమైన స్థానాన్ని బ్రిటిష్ పెట్టుబడిదార్లు పొందగల్గినట్లు చేయబడినది.

రెండవది: "వివక్షత"కు సంబంధించినది. గ. ఇం. చట్టంలో సెక్షన్ 113 లోని అంశం ఇది వరకే:—

రాష్ట్రాల్లోగానీ, కేంద్రంలోగానీ, పన్నులేక సుంకంవిధించే శాసనాలు చేసేటప్పుడు, ఇంగ్లండులో నివాసంగావున్న బ్రిటిష్‌పౌరులకుగానీ, అక్కడ రిజిస్టరైన ఏకంపెనీకిగాని వ్యతిరేకంగావుండకూడదు. అట్లావుంటె అది శాసనంగా పరిగణింపబడదు.

●

ఇంక సాల్లు సెక్షన్లలో ఈసంగతే విపులీకరించబడియున్నది.

సె. 113:- ఇంగ్లండులో రిజిస్టరై ఇండియాలో వ్యాపారంచేసే కంపెనీ ఇండియన్ కంపెనీగా చట్టరీత్యా పరిగణించబడును.

సె. 114:- ఇండియన్ కంపెనీలకిచ్చే ప్రత్యేకసౌకర్యాలకు ఆ కంపెనీలుగూడా అర్హత కల్గినట్లుగా భావించబడును.

సె. 116:- వ్యాపారరీత్యా లేక పారిశ్రామికంగా ఇండియాలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల శాసనాలవల్ల ఇవ్వబడే గ్రాంటులు, ప్రత్యేకవసతులు పొందడానికి ఆ కంపెనీలు అర్హతకలిగియున్నవి.

ఇది నావికాపరిశ్రమ సంగతి. సె. 115:- ఇంగ్లండులో రిజిస్టరై వ్యాపారానికి, లేక ప్రయాణానికి వినియోగింపబడే నావకు, బ్రిటిష్‌ఇండియాలో రిజిస్టరైన నావకు రక్షణ విషయంలో వివక్షణచూపకూడదు. రెంటికి సమానంగానే రక్షణ యివ్వవలెను.


శ్రీకూచి
నరసింహము పంతులుగారి
గ్రంథములు
క్రింది చిరునామాకు వ్రాసిన దొరకును
కూచి సుందరరామ్యలక్ష్మి
కేరాఫ్: కూచి వెంకటగోపాలకృష్ణమూర్తిగారు
B. Sc., AGR.
అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటరు.
నందిగామ - కృష్ణాజిల్లా.

# జమీన్ రైతు

**7-2-1941**

## కాంగ్రెసు అభ్యర్థికి విజయం

ఢిల్లీ శాసనసభకు రాబోవు ఉపయెన్నికల్లో శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ గారిని అభ్యర్థిగా ఆం. రా. కాం. సంఘంవారు నియమించారు. అభ్యర్థి సత్యాగ్రహి, కారాగారవాసి. ఈయన విజయం ప్రభుత్వానికి ఒక గుణపాఠం నేర్పగలదు - నేర్చుకునేటందుకు ప్రభుత్వం యిష్టపడితే. ఈయభ్యర్థి-అన్యాయంగా కనుపనరు పదవినుండి తొలగింపబడిన రాఘవరావుగారి పాలకొల్లు మునిసిపాలిటీ- చేర్మన్‌గా వుండిన వారని పాఠకులు గుర్తింతురుగాక! ఈతరుణంలో వీరికిపోటీనిల్వడం మహా ద్రోహం- అథవా ఎవరైనా నిల్వ సాహసించినా, వారికి వోటిచ్చి వోటు విలువను నాశనంచేసేప్రజ ఆంధ్రదేశంలోలేదని మావిశ్వాసం.

—

## పత్రికా స్వాతంత్ర్యం

పత్రికలకు నాగరికతలో నాల్గవఅంగం (Forth Estate) అనిపేరు. మొదటి మూడుఅంగాలు ప్రభువులు, మత గురువులు, సామాన్యపౌరులు. లోకంలో క్రమంగా ప్రభువులు, మతగురువులు- ఈరెండు తరగతులవారి ప్రాబల్యం క్షీణించి, ప్రజలు, పత్రికలు మిగిలినవి లోకంలో శాసనం చలాయించడానికి. అందువల్ల ధనాఢ్యుల ప్రభుత్వాలు, నిరంకుశ ప్రభుత్వాలు పత్రికలను లోగట్టుకొని ప్రజల్లో పలుకుబడి సంపాదించటానికి పూనుకున్నారు. అనుకూలంగా వుండే పత్రికలను ప్రోత్సహించి, వ్యతిరేకమైన వాటిని అణచివేసేది - ఇది ప్రభుత్వనీతి ఐపోయింది. అందులో బానిసదేశంలో ఈ అణచటానికి మితి, మేర వుండదు. పత్రికలేవుండేది ఒహాకొద్ది- ప్రజాప...గా వాదించేవి. వాటిపైన మళ్లీ అంక్షేమా?

ఢిల్లీలో పత్రికాధిపతుల సమావేశపు తీర్మానాలను గమనించి ఇండియా ప్రభుత్వం పత్రికల సెన్సార్‌ను ఒక హద్దులో వుంచితే బాగు.

—

## మొదటిపేజీ కొరవ— రంధ్రాన్వేషి:

### రామదాసునాక్షం

కోత్తపాలు సాహెబుగారు కమ్యూను మస్తావత్యకిటాక్షంల్ల సినిమా వ్యాపారంలో పదిపావులా సంపాదించుకొంటున్నారు. డిప్టిబ్యూటును ఇయి పదిమందికి వుద్యోగాలిచ్చారు ప్రొడ్యూసర్ అను ఇంకా పదిమందిని పోషింతురుగాక. సాహెబుగారు తానీషావలె ఉదారహృదయులు - వీరిదగ్గర 'ఇప్పుడు అక్కన్న మాదన్నలు వున్నారు. త్వరలో రామదాసు చేరబోతున్నారట. నాటకం పూర్తికేయును. ఇది సినిమా డైరెక్టరు - బ్రంహరోడ్డు మిత్రులు పిచ్చినాడు అనుకొనే - మరుకూరు శరత్ బి. ఎ. బి. ఎల్. "కట్టు". •

★

### కట్టమంచి రామలింగారెడ్డిగారి యుద్ధప్రచారం

అకాశంబుననుండి శంభుని శిరంబు - అందుండి సీతాద్రి, సుశ్లోకంబైన హిమాద్రినుండి భువి..........పవనాంధోలోకము క్ జేర గంగా కూలంకషను వివేకభ్రష్ట సంపాతముల్ __అని ఆక్రందించాడు మహాకవి. నేడు దీనికి సజీవోదాహరణం యీడాక్టరు. కాంగ్రెసు వ్యక్తులతో కలహించిన బోసులాంటివారు పేరు పోగొట్టుకోలేదు. సంస్థతో కలహించి బయటబడిన ఖారే - రెడ్డిప్రభృతులు నీటికంటె పలుచనైపోతున్నారు. రెడ్డిలాంటి ప్రతిభాజ్యోతులకు వాటిల్లవలసిన ముప్పు గాదుకద. లోకముక్కు బుట్టినదివాలు' తెలరాత.

—

పూర్వం రెడ్డిగారి నెల్లూరు పురమందిరోపన్యాసాలు జననుబ్రాల గర్పించినవి. ఆడిన్నటి నాటు పన్నెవాపిగ వుండినవి. ఇక మొన్నటి సభను ఆక్షేమ సనూస్తాలే అలంకారులైనారు.

అన్యథేలు మ్యాక్ గారు - సభమలుచనకు - నెల్లూరు వారికి - అన్నగంటను వచ్చేఅలవాటు లేదు - బహుశా వెంకట సుబ్బయ్య గారి సత్యాగ్రహకోలాహలం భిన్నాకర్షణం ఏమోఅన్నారు. అదినిజమే! కాని రెడ్డిగారిలో ప్రజములాగగలిగిన శీవనత్తువ నశుమైపోయిందని బహుశా దొరగారికి తెలిసినా అనడం ఔచిత్యంకాదు గదా!

రెడ్డిగారు మేధావంతులులెండి! మ్యాక్ గారు ఏమన్నా జనంరాని కారణం ఆయనకుబాగా తెలిసివుంటుంది.

కానాన్నివుంటే చేపు పెట్టమనండి - ఎంత జనం మూగుతారో - అన్నాడు ఒకవిద్యార్థి.

స్థాల ఫారంమీద ముగ్గురు కూర్చుంటే ఇద్దరికే నూలవేయడం పంక్తి వలపమ్ం. పువ్వులబుట్టకు అక్షయగుణం లేదు గాబోలు!

ఇందులో ఒకరసవత్తరఘట్టం. జనంతిగువాళ్ల ప్రజ అవుతారేమో అని లౌడ్‌స్పీకర్లు ఆరేంజి చేసినారు, పట్నమునుండి బయలుదేర వలసిన యీ లౌడ్‌స్పీకర్ల మనిషి - నెల్లూరుకు బదులు నెల్లూరుకు పోయినాడు, ట్యాక్సీలో మరలా సమయానికి పట్టుకొని వచ్చినారులెండి.

ఈవిమర్శన యుద్ధప్రచారకసభకు అన్వయింపదులెండి - రెడ్డిగారికి మాత్రమే సంబంధము.

✱

### మొహరంపులికి గాటు.

పులివేషాలు నెల్లూరుకే మాత్రమే ప్రత్యేకహక్కుగావున్నట్లున్నది. పాలస్థానములో అక్రందనకుద్యోమని వున్నది. ఇది యూదులకు అరబ్బులకు యిద్దరికీ పవిత్రమైనదే! అందుకనే యిద్దరూ దీనికాడ తన్నుకొని చస్తారు. హిందువులకు పార్వతి వాహనం కాబట్టి (సింహం - పులి ఒకే జాతి) పూజ్యము - సాహెబులకు మొక్కుబడులు. హిందువులకు లైసెన్సు యివ్వని అధికారులు మహమ్మదీయులకుగూడ ఇవ్వకుంటే పాలించిన వారైవుందురు. హిందువులకయితే దురకలు గలభా చేస్తారట. అంటే చచ్చుహిందువులు చేయరనికదా! యింత బందోబస్తులో పులిని బోనులోపెట్టి వీధులవెంట త్రిప్పటం వింతంగా కనుబడుతున్నది. యీపులికంటె సర్కస్ పులికే కొంత స్వాతంత్ర్యముండే టట్లున్నది డేరాలో. ఇంతకూపులి బయటకు వచ్చినప్పుడల్లా సోడాబుడ్లు - నాటుబాంబులు ప్రేలినవి. అంటే కొందరు సారులు సహించలేదన్న మాటగదా - ఆసర్వాతనైనా పులులను అదనికి ఏల తరుమరాదు. అల్లరిలేకుండా ఆ నచి పులినిఆడించినామనే ఖ్యాతిని అధికారులు పొందనా యీ ప్రదర్శనమంతా!

చివరకు - మూమారు రెండువందలమంది తుపాకుల మధ్య వుండేపులి పోలీసుస్టేషన్ దగ్గరే గుండు దెబ్బ తిన్నదంటే - యీపులి తెకబడి ఒంటరిగావస్తే ఎంత అపాయమో చూడండి!

కాబట్టి అధికారులు లైసెన్సుఇస్తే యిద్దరికీ ఇవ్వండి - నిరాకరిస్తే ఇద్దరికి చేయండి - నెల్లూరు బాగుపడుతుంది. దీనికి భిన్నంగా ఏమిచేసినా, మనస్తాపాలు పెరుగుతవి. ఈలోపల యిరుపక్షాల పెద్దలు సామరస్యంగూర్చను ప్రయత్నించరాదా?


—హాలికుడు.

—

## ఆంధ్ర సంపాదకుల సమావేశం

ఎట్టకేలకు ఆంధ్ర సంపాదకుల గోడు వినబడడానికి, వారివ్యక్తిత్వం బయల్పడడానికి, వారిఅభివృద్ధి మార్గాలు అన్వేషణ కావడానికి ఒకమార్గం ఏర్పడినట్లు- ప్రప్రథమ ఆంధ్ర సంపాదక మహాసభ ప్రారంభంతో. అధ్యక్షులు, ప్రారంభకులు, సంపాదకలోకంలో గణుతికెక్కినవారు. సభ నిర్విఘ్నంగా, జయప్రదంగా జరుగుతుందని ఆశిస్తున్నాము.

—



### ఆచార్య రంగాగారి విడుదల

1-4-40 తేదీన మద్రాసులో రంగాగారిని నిర్బంధించి 1 సం॥ శిక్ష రు 500 లు జుల్మానా విధించారు. రు 500 ల జుల్మానా చెల్లించలేకున్నారు. గాన రంగాగారు బహుశా ఈనెల 11 తేదీన విడుదల కావచ్చును.

—

## నెల్లూరు ముచ్చట్లు

—విమర్శకుడు.

### టవున్‌లో కలరా-

గతవారంలో 4 తేదీవరకు 23మందికి తగిలింది, 12 మంది మరణించారు. లైటువుళ్ళనుండి వచ్చి ఆసుపత్రికి చేర్చిన 16 లో 6 గురు మరణించారు. గతవారంలో 6524 మందికి నివారిమందు వేయబడినది.

•

### పండితరాయల వర్ధంతి.

సంస్కృత కాలేజీలో పండితరాయవర్ధంతి జరిపారు రసాభాసంగా. ఎవరికి వర్ధంతి జరుపుతున్నామో సభలో వారినే విమర్శించడం అంత మంచి పద్ధతికాదేమో? ఆ విమర్శ మరోమాటు పెట్టుకోవచ్చు కావాలంటే.

సంస్కృత కళాశాలలో సంస్కృతోపన్యాసాన్ని నిషేధించడం అన్యాయమని తప్పు.

•

### వెంకటస్వామి మర్డరు

సీతారాంపురం కానిస్టేబిలు అకస్మాత్తుగా చావడం అనుమానాస్పదంగా ఉంది. సగం రాత్రి వేళప్పుడు దొంగసారాయి కాస్తున్నారని యితన్ని తీసుకపోవడం, వీరితోటి వెంకటస్వామికి విరోధముదున్న, సబ్‌యిన్స్పెక్టరుకు అల్లుడున్నూ అయిన అప్పారావు ఆ సమయానికే నెల్లూరునుండి సీతారాంపురం వచ్చియుండడమే గాక వీరితోటి కేసుపట్నాకు పోవడం, అకస్మాత్తుగా వెంకటస్వామి అక్కడ చావడం, చాలా ఆలశ్యంగా శవం స్టేషనుకు తేవడం, అతని మరణాన్ని గూర్చి వెంకటసామి భార్య, మామ, అత్తేవల చెపుతున్నా శవాన్ని పోస్టుమార్టను చేయించకుండా ఆ శవాన్ని అంత్యక్రియలకు భార్యస్వాధీనం చేయడం, భార్య - మామ ఉదయగిరికి వరుగత్తి తహశీల్ దారుతో మొరపెట్టుకుంటే వారు సీతారాంపురం వచ్చి విచారించి శవాన్ని తహశీల్ దారు పోస్టుమార్టను చేయించడం, వీటన్నిటినిబట్టి వెంకటసామి చావు విషయం పూర్తి అనుమానానికి ఆస్కారంఏర్పడుతుంది.

ఇంతవరకు ఎవర్ని అరెస్టుచేయలేదు. సబ్‌యిన్స్పెక్టరు పోస్టుమార్టను చేయించని కారణానికైనా అతన్ని వెంటనేసస్పెన్షనులో ఉంచి ఉండాలి. అపనిచేయలేదు. చచ్చిపోయిన వెంకటస్వామి కడుపులోని పదార్థ వివరణ యింకారాలేదట.

ఇందులో తహశీల్ దారు విచారణకు ప్రాధాన్యమివ్వాలి. సర్కిల్ యిన్స్పెక్టరు వాదం మరేదో ఉందని వింటున్నాం. దాన్ని మేము విసిగించుకోము - మీరూవినొద్దు.

డి. యస్. పి. గారు దీనిలో ఉదాసీనం చేయరనుకుంటాము.

—

### ఏ. సి. సుబ్బారెడ్డిపార్కు

సంతపేట బస్సుస్టాండుపద్ద కాలువగట్టున, ఇదివరకు పాయఖానాలక్రింద వినియోగిస్తున్న సలం ఇప్పుడు పార్కుక్రిందమారింది, దీనికి ఏ. సి. సుబ్బారెడ్డి పార్కు అని పేరుపెట్టారు. 5-2-41 తేదీ సాయంత్రం 6-30 గంటలకు ప్రవేశోత్సవం శ్రీ బెక్కు-వరపు రామిరెడ్డిగారిచే జరుపబడినది. పార్కులో పబ్లిక్ రేడియో అమర్చారు. దాన్ని గూడా రామిరెడ్డిగారే బహిర్గత పర్చారు. వెనక పాయిఖానాదొడ్డిగా వుండిన ప్రదేశం నేడు ఇంద్రోద్యానంగా మారింది! ఆహా! కాలమహిమ!

—

# శ్రీ గెలిటీగారి జడ్జిమెంట్లు

శ్రీ కె. యల్. నారాయణరావుగారు, వెంకటగిరి సత్యాగ్రహి (నెల్లూరు ప్లీడరు)గారి కేసు తే 28-1-40 దీన గూడూరు జాయింట్ మేజస్ట్రేటు శ్రీ ఆర్. గెలిటీ ఐ. సి. యస్ గారివద్ద పాలకపూర్ క్యాంపులో విచారణకు తీసుకోబడినది.

కోర్టు ప్రశ్న:- డిఫెన్సుఆక్టు 5వ సెక్షన్ ప్రకారం ద్వీపాంతరవాసశిక్ష విధింపవచ్చు. బ్రిటిషు ప్రభుత్వంతో యుద్ధంచేసే శత్రురాజ్యాలవారికి (జర్మన్లకుగాని, ఇటాలియన్లకుగాని) సహాయపడవలెనని మీకేమైన వుద్దేశ్యంవున్నదా? వుంటే అది 5వ సెక్షన్ క్రిందికి రావచ్చు.

ముద్దయి జవాబు:- నాకటువంటి వుద్దేశ్యం లేదు. అది కాంగ్రెసు వుద్దేశ్యంకూడాకాదు.

కోర్టు ప్రశ్న:- మీరుచేసిన పని అట్లా మీకు వుద్దేశ్యం వున్నదనడానికి ఆధారమైతే మీకు దారుణమైన శిక్ష విధింపబడవచ్చు.

సమాధానం:- నాకేమీ భయంలేదు నాకేసు సెషన్సుకోర్టుకు విచారణకు పంపించండి.

కోర్టు:- ఆ సెక్షన్ క్రిందికి మీరుచేసిన నేరం వస్తుందా రాదా యని విచారించ వలసియున్నది. గూడూరులో మళ్లీ మీకేసు విచారణకు తీసుకోబడుతుంది.

తే 29-1-41 దీన గూడూరులో కేసు విచారణకు వచ్చినపుడు కోర్టువారు ముద్దయిని ప్రశ్నించారు:- గొర్లమందవలె కాంగ్రెసువారంతా ప్రవర్తిస్తున్నారు. కాంగ్రెసు కార్యక్రమం మనిషి యొక్క ఆలోచన, వివేచనాశక్తిని నాశనం చేస్తున్నది. ఆలోచించుకోని, మీ అభిప్రాయం మార్చుకోకూడదా?

ముద్దాయి సమాధానం:- ఆలోచించేదేమీ లేదింక.

అంతట కేసు తే 30-1-41 దికి వాయిదా వేయబడింది.

తే 30-1-41 దీన గూడూరులో గెలిటీగారు ముద్దయికి 3 నెలలు కఠినశిక్ష ఏ క్లాసు వంద రూపాయల జుల్మానా విధిస్తూ ఇట్లా తీర్పు చెప్పారు:-

శత్రురాజ్యాలకు సహాయంచేసే వుద్దేశ్యంలేదని ముద్దాయిచెప్పినమాటలు విశ్వసిస్తున్నాను గనుక నేరం డిఫెన్సుఆక్టు 5వ సెక్షన్ క్రిందకు రాదు. డిఫెన్సురూల్సు 38 (5) క్రిందకు నేరం సందేహంలేకుండా వస్తుంది. ముద్దాయికి ఏంతశిక్ష విధించడం అనేది తెలియకుండావున్నది. ఎంత ఎక్కువశిక్షవిధిస్తే అంత పెద్దసర్టిఫికేటు సంపాదించుకున్నట్లు ముద్దాయి భావించేవాడు. జైలుకు పోతానని కూర్చున్నాడు. కనక నేరంమళ్లీచేయకుండాచేసేనిమిత్తం శిక్షవేయడం అనేది ఈ ముద్దాయి విషయంలో వర్తించదు. ఎక్కువగా జరిమానావేస్తే ముద్దాయికుటుంబం భరించలేదు. దానివల్ల ముద్దాయి చిత్తవృత్తిలోకూడా మార్పు కలుగదు. అట్లా మార్పుకల్గించడానికి ఏంచేయవలెనంటే- డైనమైట్ యొక్క శక్తిగల పదజాలప్రయోగంతో, సమర్థుడైన ఉపాధ్యాయుడైనా ముద్దాయి తలకాయలోని దురభిప్రాయాలన్నీ తొలగిపోయేట్లు కొంతకాలంవరకూ అదేపనిగా బోధించగలిగి వుండవలె. అప్పుడే మైనా బహుశా ??? సింగ్‌నుండి ముద్దాయిబుర్రలో స్థిరాయించి దురభిప్రాయాలు తొలగిపోతయేమో! ఒంత కూ లేని నాయకులు చెప్పినట్టుతప్ప, ఇతరమార్గాన ముద్దాయి నడుచుకోడు. అందువల్ల 3 నెలలు కఠినశిక్ష- ముద్దాయి పోషణభారం నిర్వహించేందుకే పొలాలమీద పడకుండా వందరూపాయలు జరిమానా విధించడమైనది. కట్టకపోతే 1 నెల కఠినశిక్ష.

శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారికి 3 నెలలు కఠినశిక్ష, ఏ. క్లాసు రు. 500 జుల్మానా కట్టకపోతే 1 నెల కఠినశిక్ష, మైకా మైనర్, (గూడూరు సత్యాగ్రహి) కేసు తే 30-1-41 దీన గూడూరులో విచారణకు వచ్చింది. గూడూరు యస్. ఐ. సాక్ష్యం:- 200 మందిగల సభలో యుద్ధవ్యతిరేక వాక్యాలు పలికాడు. పలుకుబడి గలవాడు, కాంగ్రెసులో కృషిచేసేవాడు ప్రజాసేవయందు అభిలాషగలవాడు.

కోర్టు (మేజస్ట్రేటు గెలిటీగారు) ప్రకటన:- నిజంగా ప్రజాసేవ చేసేవాళ్లను జైలుకు పంపడం నాకిష్టంలేదు. బయటవుంటే వాళ్లు ప్రజలకు ఎంతో సేవచేయగలరు, ప్రస్తుతం రాజకీయ పరిస్థితినిగురించి నేనుమీతో చర్చించ దలచుకున్నాను. అందువల్ల కేసురేపటికి వాయిదా వేశాను. డిఫెన్సురూల్సు 38 57 క్రింద నేరం చేసినట్లు నిర్ణయించడ మైనది.

తే 30-1-41 దీన విచారణపూర్తిగా ఇట్లా తీరు చెప్పారు. ముద్దాయి నిశ్చలభక్తిగల కాంగ్రెసువాది. ధనవంతుడు, ఔదార్య ప్రవర్తనగలవాడు, కాని ఈయన ఎంతమంచివాడో అంత ఎక్కువచెడ్డగా వున్నది ఈయనచేసినఅపరాధం మనిషిఎంత నిశ్చల హృదయం గలవాడైతే, అంత చెడుపు గలుగుతుంది, అతని స్వంత అభిప్రాయం యొక్క ప్రకటనవల్ల. ముద్దాయి 38 (5) డిఫెన్సురూల్సుక్రింద నేరంచేశాడు. మిలిటరీ దండయాత్రను అహింసవల్ల ఎదుర్కోవలెనని బహిరంగంగా ముద్దాయి ప్రకటించాడు. సాధారణంగా మానవ స్వభావం విషయంలో గుర్తింపవలసిన విషయాలను గుర్తించ నంటాడు. ఫాసిస్టుమానవ జంతువుకు మనుష్యప్రాణం అంటే లెక్కలేదు. దాన్ని రక్షించడం ప్రధానమైతే శక్తికి ప్రతిశక్తి నుపయోగించకుండా వుండేదెట్లా?...ముద్దాయి చెప్పినమాటలు విదేశీయుల క్షేమానికి ఉపద్రవం ఇప్పుడు ప్రపంచంవుండే స్థితిలో కేవు లవకలలు కంటూవుండే ఆదర్శలోకం అమల్లోకి వస్తేతప్ప పరిస్థితిఅంతే. ఈడివిజన్‌లో ప్రజాసేవ చేయగల ముద్దాయి వంటివారు బహుకొద్దిమందే వున్నారు అయినప్పటికి ఎంత వద్దనుకున్నా, శిక్షవిధించక తప్పడంలేదు.

శ్రీ చాబూ సాహెబు గారికేసులో జడ్జిమెంటు సారాంశం:- అహింసలో, స్వీయ మనస్థుడైన కాంగ్రెస్ ప్రెసిడెంట్ వలెనే ఇతనికి నమ్మకం లేదని ఖండితంగా నేను చెప్పగలను, ముద్దాయి చేసిననేరం చాలాస్వల్పం గనక రెండణాలు జుల్మానా, కోర్టు లేచేవరకు శిక్షవిధించాను

శ్రీ మంజులూరు చెంచురాఘవులు శెట్టి గారికేసులో జడ్జిమెంటు సారాంశం:- ముద్దాయి పసివాడు. ఆస్తికలవాడు. పార్టీ క్షేమంకంటె దేశక్షేమం ముఖ్య మనేసంగతి గ్రహించి చట్టబద్ధమైనరీతిని ప్రవర్తించి పరిపాలనలో దోషాలుంటే సరిజేయడానికితోడ్పడవచ్చు. చట్టరీత్యామార్పులు చేయడానికి అవకాశంవుండడమే బ్రిటిష్ పరిపాలనావిధానంలోని విశిష్టత......ముద్దాయికి 500 రూపాయల జుల్మానా, కోర్టులేచేవరకుశిక్ష.

---

నారదసంసారం: ఇది గజపతి పిక్చర్సువారి ప్రథమ చిత్రం. వీరికి 10 లక్షల పెట్టుబడితో స్వంతస్టుడియో కట్టి వరుసగా చిత్రాలు తీద్దామనే సంకల్పం ఉందట. ఈచిత్రాన్ని దిగ్దర్శకులు వర్లాకిమిడి రాజకుమారులు యస్. బి. దేవకుమార్ సాహెబ్ గారు డైరక్టుచేస్తారట. ఫిలిం పరిశ్రమలో వీరిది అందెవేసిన చెయ్యని అంటున్నారు. ఈ సంసారానికి మాటలు - పాటలు ఆంధ్రవిశారద తాపీ ధర్మారావునాయుడు గారివి.

# నెల్లూర్లో మొహరం గలాటా

ఈ సంవత్సరం మొహరం పండుగలో 8 పులివేషాలకు లైసెన్సు యివ్వబడినవట. 1 తేది పులివేషం కామాటివీధి సమీపానికి రాగా సోడాబుడ్డి పడినది. 3 తేది మధ్యాహ్నం మరొక పులి పోతుంటే చిన్నబజారులో మరొక సోడాబుడ్డి పగిలిందట, చిన్న రాళ్లుకూడా పడినవట. పోలీసులు సర్దుబాటుచేశారు. ఆ సాయంత్రం పులివేషాలు పోతూవుండగా కూరగాయ లంగళ్లవద్ద సోడాబుడ్లు పగిలినవని, ఒక పెద్ద టపాకాయ ప్రేలినదనీ తెలుస్తున్నది. కామాటివీధి మొదట్లో కిల్లీ దుకాణం లూటీఅవుగపోతే పోలీసులాపారు. ఆ సందర్భంలో కడమాతల నరసింహం, ఏలూరి నరసింహం, ఏలూరి మస్తాన్ గార్లను అరెస్టుచేసి రిమాండులో వుంచియున్నారు. టవున్ పోలీసు స్టేషను ప్రక్క హార్మోనియములు రిపేరుచేసే దొరస్వామినాయుని అంగడియెదుట సోడాబుడ్డి ప్రేలిందని ఆ నాయుడిని అరెస్టుచేశారు. 6 తేది రాత్రి కరోడావీధిలో పల్లేరుగాయలు, గాజు పెంకులు దారిలో పోశారని హిందువుల యిండ్ల తలుపులన్నీ మహమ్మదీయులు బద్దలుకొట్టారు.

## సంతపేటగలాటా - లాఠీచార్జీ - లూటీ

తే 6 దీ సాయంత్రం సంతపేట మండపం దగ్గర నాల్గువీధులు కలిసేచోట పులివేషం ఒకటి వచ్చింది! దానివెంట రిజర్వుపోలీసు, అందరు పోలీసు అధికార్లు, మేజస్ట్రేటు మున్నగు ఉద్యోగులు కావలసినంత బందోబస్తు వస్తున్నది. వీరి వెంటకొన్ని వందలమంది మహమ్మదీయులు కర్రలతో వస్తున్నారు. అక్కడ కొచ్చేవరకు గుంపులోనుండి ఒకసోడాబుడ్డి విసరబడ్డది. ఆపెంకులు ఒకపోలీసుకు మాత్రంకాలికి గాయం తగిలినది. అంతట పోలీసులు, మహమ్మదీయులు నిరపరాధులైన ప్రజలమీదపడి కుక్కమారిగొట్టారు, కొందరుమహమ్మదీయులు కర్రలతో చుట్టుప్రక్కల అన్ని యిండ్లమీదకు ఎక్కి, నానాగలభా చేసి, జనాన్ని కొట్టారు పోలీసుల ఎదుటనే. కొన్ని సందుల్లో దూరి, యిండ్లలోదూరి, కొట్టారు. కొందరు హిందువులను వాళ్లుకొట్టి పోలీసులవద్దకు తేగా వారూగొట్టారు. ప్రక్కనున్న హోటల్లో కాఫీకివచ్చిన సైదా సుబ్బరామయ్య తమ్ముడు శేషయ్యనుకూడా కొట్టారు. సైకిల్లో పోతూవుండిన కరోడావీధి ఉల్చి సుబ్రహ్మణ్యాన్నికూడ గొట్టారు.

ఈగలటాకు భయపడి ప్రక్క బంకుషీరాస్వామి మూస్తుంటే అతన్నికొట్టి పోలీసుస్టేషన్లో మూసివేసి తెల్లవారి వదిలారు. గొల్ల వత్తిరంగయ్య కొడుకు సందువీధిలో వెళ్లుతుంటే మహమ్మదీయులు విపరీతంగా గొట్టారు. ప్రక్కనచిల్లరంగడికారు తుమ్మలచర్లమస్తాన్ అంగడి మూస్తుంటే అతన్ని, అతనిమామను మక్కమార గొట్టారు. సబ్ మేజస్ట్రేటు అడ్డుపడకుంటే, వాళ్లను చంపేసి వుందురు. వాళ్ళకు కాపుదారీగా ఒక కానిస్టేబిలును సబ్ మేజస్ట్రేటు అక్కడేవుంచాడుపాపం! కాకర్లవారివీధి కాపురస్థులు దోర్నాదుల దశరథరామయ్యఅనే వైశ్యకుర్రవాణ్ణి, కొమ్మిరెడ్డి దూనాదిరెడ్డిఅనే కుర్రవాణ్ణి కొట్టి అరాత్రి పోలీస స్టేషనులో మూసేసి తెల్లవారి వదిలారు. ఆ ప్రదేశానికి ¾ ఫర్లాంగులలో వుండే బోస్టువీధిలో ఒక యింటి తోపుల తియ్య వెంగళం, రామయ్య, పోసాని మస్తాన్‌నాయుడు, దస్తగిరి సాహెబు, (డ్రైవర్) గారలు పీర్లాడుతుండగా యింట్లోదూరి వాళ్ళనుకొట్టి ఆ తియ్యవెంగళం అనే అతన్ని విపరీతంగా కొట్టి అరెస్టు చేసి తీసుకపోయినారు, వీరితో పీర్లాడుతుండిన దస్తగిరి సాహెబు, యితను గలాటాలోకి పోలేదు, వాళ్ళతోకూడ పీర్లాడుతున్నాడని చెప్పినా కూడా - వదలకుండా పట్టుకపోయినారు. సోడాబుడ్డి పగిలిన చోటుకు ఈ సందుకు సంబంధమే లేదు.

## స్త్రీనగ పెరుక్కోని ఆమెను హింసించారు

ఆ యింటిలోని అప్పనేని శేషమ్మ మెడలో పది సవర్లబంగారు గోపర్గంగొలుసు పెరుక్కపోయినారట. ఆమె తాళిబొట్టు బంగారుగోపతాడులో వుండగా, దాన్ని ఆమె పెరుక్కోనీయకుండా అడ్డుపెట్టినందుకు ఆమెను నానాహింసపెట్టి, కొట్టి, చేతిమీద పేనాకత్తితో కూడా కోసినారు. కోసినగాయంకూడా తగిలివున్నది ఈ గలాటాకు రవబిడ్డ సరోజని అనే అమ్మాయిని భయపడి గోడదూకల పారవేసిందట. ఈసంగతి పోయిన సంగతి పోలీసులకు ఎందుకు రిపోర్టు చేయలేదని అడిగితే, మళ్లీ తంటాలేమోనని భయంతో చేయలేదని చెప్పినారు. పాపం! ఆమె ఇప్పుడుకూడా అభయంతో గడగడలాడి పోతున్నది. ఆ చుట్టుప్రక్కల వైశ్యులిండ్లల్లోదూరి గలభా చేశారు. ఆడవాళ్ళంతా భయపడి కంట్లుగొంగురు పాయ్యేట్లు ఏడ్చిన దృశ్యాలు నేను చూచాను.

6 తేది మధ్యాహ్నం రెండుపులులు 1½ గంటలకు ఆచారిన దక్షిణంగాలోయి తిరుగా 2 గంటలకు ఆచారిన వచ్చినపుడు, సామాన్యకాపుదారీ వున్నప్పుడు ఏగలభా జరగకపోవడం సాయంత్రం ఒకపులివేషంతోకూడా ఇంతమందిమహమ్మదీయులు కర్రలతో రావడం, కావలసినంత పోలీసుబందోబస్తు. అధికార్లు ఉన్న ఈసమయంలో మాత్రం ఈసోడాబుడ్లు ప్రేలడంచూస్తే మహమ్మదీయులే ఈసోడాబుడ్లువేసి గలభాచేసి హిందువులమీద పగ సాధించడానికి చేశారనికూడా అనుమానించ దగియున్నది. మొదటినుంచికూడా ఈప్రేలిన సోడాబుడ్లు ఎవరు వేస్తున్నారో చూచిన వారొక్కరూ లేరుకాబట్టి హిందువులే వేస్తున్నారని చెప్పడానికికూడా తగిన ఆధారాలు లేవు.

ఈవిషయంలో అధికార్లచర్య ఏమీ బాగు లేదు. వెనక ఒక సోడాబుడ్డి ప్రేలిందని హిందువుల పులివేషాల లైసెన్సు లూడదీసిన పోలీసులు ఇంతగలభా జరుగుతుంటే పలుక్కుండా వుండడం ఏమీ న్యాయంగాదు. 4 తేదినుండి అంగళ్లుమూసి హిందువులు హర్తాల్ చేస్తున్నారు.

ఇకమీదకూడ ఈగలాటా సర్దుకోకుండా హెచ్చునేమో! మహమ్మదీయ ఉద్యోగులను తొలగించి క్రైస్తవులనైనా వారిస్థానే నియమించడం సబబు.

హిందువులకు జరిగిన ఈ అత్యాచారాలను హిందూసభవారు వెంటనే ప్రభుత్వానికి తెల్పి, తగురక్షణ, న్యాయం కల్గేటట్లు చేయడం, అత్యవసరమని హెచ్చరిస్తున్నాము.

—మావిలేఖరి.

---


## కలరా మందు

### పేదలకు మాత్రం ఉచితం

ధనవంతులు, పేదలకూడావచ్చి వందలకొంది ఉచితంగా తెమ్మని బాధిస్తున్నారు.

అవిధంగా యివ్వడానికి సాధ్యంకాదు. పేదలకుమాత్రం ఒక పెట్టె ఉచితంగా యిస్తాము. రిస్కీ గల్లవారు కొనుక్కోని పోవలెను.

| | |
|---|---|
| కర్పూరాదివటి సీసా | రు 0-4-0 |
| మాత్రంపొట్లాం | 0-4-0 |

డాక్టరు పటూరు శ్రీనివాసాచార్యులు.
టవున్‌హాలుఎదుట, నెల్లూరు.

# గూడూరులో ఏనుగ నరసారెడ్డిగారి సత్యాగ్రహం

## గలిటీ- రంగాచార్యుల ఉపన్యాసాల సంరంభం

ఈ 1.2.41 దీన శ్రీ ఏనుగ నరసారెడ్డిగారు సత్యాగ్రహం చేయుటానికి రామమందిరం వద్దకు వచ్చి, సత్యాగ్రహం చేయవలసిన సమయం ఉ॥ 8.30 గంటలు ఇంకా కాలేదు గనుక, ఆ వరకు గలిటీగారు (మేజిస్ట్రేట్) తమ్ము నిందిస్తూ తనపైన గావించబడిన నిందారోపణకు సమాధానం చెప్పడానికి ప్రారంభించారు. సభకు రైతు వాత్సల్యులైన యన్. జి. రంగాచారిగారు అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు ప్రారంభోపన్యాసంలో ఇట్లా అన్నారు:- సత్యాగ్రహి కేసులు విచారణ చేసేటప్పుడు మేజిస్ట్రేట్ గలిటీగారు కేసుకు సంబంధించని ప్రశ్నలన్ని వేసినారు. ఇక మీదట సత్యాగ్రహులు అటువంటి ప్రశ్నలకు బదులు చెప్పకుండా వుండడమే ఉత్తమం. లేదా? తగినట్లు ఘాటుగా ప్రత్యుత్తరం చెప్పవలసింది. కొన్ని టికెట్టి, కొన్ని ప్రశ్నలకు బదులు చెప్పకుండా వుంటే, దానిమీద మేజిస్ట్రేట్ గారు ఏమేమో ఊహలల్లి, ముద్దాయికి వ్యతిరేకమైన సంగతులున్నట్లని నిర్ధారణ చేస్తారు. అసలు మేజిస్ట్రేట్ గారికి సత్యాగ్రహులు జవాబివ్వవలసిన జవాబ్దారీ ఏమున్నది? తమ్ము నెలెక్టుచేసిన కాంగ్రెసు కమిటీకే వారు జవాబ్దారీ.

పిమ్మట నరసారెడ్డిగారు ఉపన్యాసమిస్తూ, సత్యాగ్రహ విధులను తాము శక్తులా తానూ నెరవేర్చవలెనని చెప్పుతూవుండగా, మేజిస్ట్రేట్ గలిటీగారు సభలోకి వచ్చి, తాముకూడా ఉపన్యసించవలెనని చెప్పినారు. అంతట గలిటీగారు చెప్పేమాటలను వినవలసినదని సభికులకు విన్నవించి, నరసారెడ్డిగారు కూర్చున్నారు.

### గలెటీగారి ప్రసంగం

ఇండియా అంతటిలోనూ ఉభయపక్షాల వారూ ఒకే వేదికమీద తమ అభిప్రాయాలను వెల్లడించడానికి అవకాశం గల్గడం ఇదే ప్రప్రథమం. నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు నరసారెడ్డిగారిని నే నభినందిస్తున్నాను. బహిరంగంగా ఇరుపక్షాల అభిప్రాయాలు వెల్లడిగావడానికి ఈదేశంలో బహుకొద్ది అవకాశాలే వుంటున్నవి. రెండుపార్టీలవారి మాటలువిని, తర్వాత నిర్ణయించుకో వలసిందని గూడూరు పౌరులను నేను కోరుతున్నాను. నూతాకుపేటలో, వెంకటగిరిలో బద్దిపూడి వెంకటనారాయణరెడ్డి, కమతం సుబ్బరంగారెడ్డి సత్యాగ్రహం గావించిన సభలను హాజరు వుదామనుకున్నాను గాని, ఎక్కువవని వుండడంవల్ల సాధ్యంకాలేదు. వాళ్ళ అభిప్రాయాలేమిటో స్పష్టంగా తెలుసుకునేందుకు నా కోర్టులో సత్యాగ్రహులను నేను ప్రశ్నిస్తే, వాటికి సమాధానాలు యివ్వడానికి వారు నిరాకరించారు.

### అవసరమైతే క్షమాపణకూడా!

నరసారెడ్డిగారి కేసును విచారిస్తూ నేను ఇదివరకు మాటాడినది కఠినవాక్యాలేమైనా, అబద్ధాలేమైనా చెప్పివుంటే, అప్పుడే చెప్పాను - యిప్పుడు మళ్లీ చెబుతున్నాను, క్షమాపణ కోరడానికి సిద్ధంగావున్నాను. నా జడ్జిమెంటు సంగతి గాంధీగారికి తెల్పితే, నరసారెడ్డిగారికి ప్రతి సత్యాగ్రహ రద్దుకుండ వలసివస్తుందిగా గాంధీగారు ... యిచ్చినమాట నిజమేనా? సత్యాగ్రహం మళ్లీ ఇచ్చినందుకు 15 రోజులు వస్తున్నారటనే!

నరసారెడ్డిగారు:- అవును. గాంధీగారు ఆజ్ఞయిచ్చారు. మేజిస్ట్రేటు నన్ను దూషిస్తే దూషించారుగాని కేసవాయిదాలను అనవసరంగా తూలనాడినప్పుడు నాకు బాధకలిగింది. ఇప్పుడు నేను ప్రతినిత్యం తప్పక వచ్చుచుతూవున్నాను.

గలెటీగారు:- ఏమో వడికేవిషయం, నేను నమ్మను. ఘరానా మనుష్యులైతే నేను గౌరవిస్తానుగాని, ఇతరులను వెక్కిరింప చేస్తాను

### గాంధిగారువచ్చినా పరవాలేదు.

నాడివిజన్లో యుద్ధప్రయత్నానికి వ్యతిరేకంగా ఎవ్వరూ ఏమిచేయలేరు. గాంధీగారు స్వయంగా వచ్చినా ఫరవాలేదు. జిల్లా జడ్జి ఇ. ఇ. మ్యాక్ గారికి, గాంధీగారికీ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల్లో గాంధీగారు వ్రాసిన లేఖలో రెడ్ క్రాస్‌కు సహాయంచేస్తే డిసిప్లినరీచర్య కాంగ్రెసు వాదులపై తీసుకోవబడదని గాంధీగారు చెప్పినారు. ఇంగ్లండులో 'క్వేకర్లు' అవలంబించే సిద్ధాంతంయిది. యుద్ధంఅంటే వాళ్లకు గిట్టకపోయినా, యుద్ధంవల్ల బాధపడ్డవారికి సహాయంచేస్తారు. గాంధీజీ అతని గతిలో చేరినవారు. ఆయన చెప్పేది అట్లావుంటే ఇక్కడ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ లేమి చేస్తున్నవి? రెడ్ క్రాస్ విషయంలో గాంధీగారా ప్రకారంగా చెప్పిన దానికి ఎంతోమంది కాంగ్రెస్ వాదులు ఆయన మీద కోపంగా వున్నారు కొంతమంది నిజమైన కాంగ్రెసువారున్నారు. ఎక్కువమందినమ్మకస్థులు కానివారున్నారు. నాయకులైన మౌలానాఆజాద్, సి.రాజగోపాలచారి వంటివారు గూడా చెప్పేమాటల్లో ఒక దానికొకటి సంబంధం లేకుండా వున్నది. వారు అబద్ధాలుకూడా చెప్పారు.

### శ్రీ నరసారెడ్డిగారి ఉపన్యాసం.

శ్రీ గెలిటీగారి నిందారోపణలకు ప్రత్యుత్తరమిస్తూ ఇట్లా చెప్పినారు:- కాంగ్రెసులో నేనొక అల్పసేవకుడను. నా యథాశక్తి నేను సేవ చేస్తున్నాను. గెలిటీగారి డిక్టేషను ప్రకారం ఈ హాస్టలుకు, ఆ హాస్టలుకు చందాలివ్వడం నాపని కాదు. నాకాడులోని హరిజనహాస్టలుకు ఒకసారి 10/- విరాళంయిచ్చాను.

గలిటీగారు:- ఎంతగొప్ప విరాళం యిచ్చావయ్యా. ఇక చాలు పూరుకుందురూ! మీరు గొప్ప సేవకులే లెండి!

శ్రీ రంగాచారిగారు:- సభామధ్యంలో లేచి ఉపన్యాసకుని అసభ్యంగా గలభా చేయడంతగదు.

అధ్యక్షుని హెచ్చరింపుతో, గలిటీగారు పూరుకున్నారు.

మళ్లీ నరసారెడ్డిగారు ప్రారంభించారు:- ఎన్నోకష్టాలకు సహాయ్యం కొని, తప్పకుండా హరిజనలకు యిస్తున్నాము. కలిచేడులో మైకా గనివద్ద హరిజనులకు పాఠశాల ఏర్పరచినాము... .. ఇక అసలు విషయానికి వస్తే, ప్రభుత్వంయొక్క కేంద్రస్థానపాలసీలోని అవివేకం చూడండి. భారతీయులను నమ్మి, అందరికి తర్ఫీదుయిచ్చివుంటే యిప్పటికి మిలిటరీకిగల సైన్యం ఎంతో యీదేశంలో వుండేది. కాంగ్రెసువారిని దూషించడం అన్యాయం. నన్ను అరెస్టుచేయకపోతే గూడూరునుండి ఢిల్లీవరకు ప్రయాణం చేస్తాను. గాంధీగారి ఆజ్ఞానుసారంగా, అవసరమైతే అహింసాత్మకంగా పోరాటానికి సంసిద్ధంగా వున్నాను.

నరసారెడ్డిగారి ఉపన్యాసం ముగింపుకాగానే, గలిటీగారు సభలోనుండి లేచి వెళ్ళిపోయినారు. అంతట రంగాచారిగారు (సభాధ్యక్షులు) గలిటీగారిని సంబోధిస్తూ, మీటింగు పూర్తియ్యేవరకు వుండి, తాను చెప్పేదంతావిని వెళ్ళడం బాగుంటుందని చెప్పారు.

గలిటీగారంతట మళ్లీ సభలో కూర్చున్నారు.

### శ్రీ రంగాచారిగారి ఉపన్యాసం

సభాధ్యక్షులైన రంగాచారిగారు ఉపన్యసిస్తూ గలిటీగారి ప్రతి ఒక పాయింటును తీసుకుని ఖండిస్తూ ఇట్లా చెప్పినారు:- అహింసను గురించి పాశ్చాత్యులకు తెలియడం దుర్లభం. ఇప్పటికింత శోధ యూరపుఖండంలో హింసా పద్ధతివల్ల కల్గుతున్నా వాళ్ళకు అహింసపై దృష్టి మరలలేదు. ఈదేశానికి సనాతనమైనది, అవలంబింపబడినది, అవలంబింప బడుతున్నది అహింసావిధానం. పాశ్చాత్య వ్యామోహంలో వున్న గలెటీగారికీతత్వం అర్థం ఎట్లా ఔతుంది?

గాంధిగారిమాట గొర్లవలె మనమంతా వింటున్నామని గలెటీగారంటారు. యూరపులో సేనానులు చెప్పేదంతా పూర్తిగా అర్థంచేసుకునే సైనికులు వారిని అవలంబిస్తున్నారా? ఈదేశానికి స్వాతంత్ర్యం సాధించడానికి కృషిచేసే వారిలో ఉత్తమోత్తమ పురుషుడు గాంధీగారు సేనాని. కనక ఆయన్ను అవలంబిస్తున్నాము. బహుశా ఆయన పద్ధతి నేర్చుకోవడంలో ఇంకా చిన్నక్లాసులోనే మనలో ఎక్కువమంది వున్నారు. కొద్దిమంది పెద్దక్లాసుల్లో ఉత్తీర్ణులైనవారు.

మనమంతా గుడ్డిగా వున్న పోతులు, గొర్లు, కోతులవలె గాంధీగార్ని అనుసరిస్తామని గలెటీగారంటున్నారే. ఆయనజాతితో పోలిస్తే కొంత సాహిత్యంవుందో!

మన సేనానిమాట వినవద్దని మనకు చెప్పేముందు, యూరపులోని సైనికులకు, వాళ్ల సేనానులను తిరస్కరించమని సలహా యివ్వమనండి. గలెటీగారిని, సంగతి తెలుస్తుంది.

ఇక బ్రిటిషు యుద్ధాశయాలంటారా? ఇదివరకు అబిస్సీనియా, జెకోస్లవేకియా స్వాహా చినప్పుడు బ్రిటను పూరుకుని ఈవేళ తమ కొంపమీదకు ప్రమాదంవస్తే, యుద్ధం చేస్తున్నారు

ఇంతెందుకు. ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదు. ఇండియా స్వాతంత్ర్యదేశం అని బ్రిటిషుప్రభుత్వాన్ని ప్రకటించమనండి!

### గలెటీగారి నిర్గమనం

అధ్యక్షోపన్యాసం ముగియగానే గెలిటీగారు లేచి వెళ్ళిపోతూ, ఎన్ని కేకలువేసినా నరసారెడ్డిగారు అరెస్టుచేయబడరనీ, ఢిల్లీదాకా అట్లే వెళ్ళవచ్చునని చెప్పినారు.

అంతట నర్సారెడ్డిగారు యుద్ధ వ్యతిరేక కేకలువేశారు. అరెస్టుచేయలేదు. ఢిల్లీముఖంగా పైలుదేరి కాలుసాగించారు.

★

### గెలిటీగారి వ్యాఖ్యపై 'హిందూ'పత్రిక సంపాదకీయం.

గెలిటీగారు సత్యాగ్రహుల విచారణకు ప్రారంభించినప్పుడు అదో కళ హుషారుగా వుండేది. ఆయనకూడా చాలా ఆనందించివుండేవాడు. ... ఒహాలా ఇప్పటికీ ఆనందిస్తున్నాడేమో!......వారిని వల్ల శాశ్వతో లేదూషణ ప్రయోగించేసి, న్యాయపాలనచేస్తున్నానని గర్విస్తున్నాడీయన...పూర్వులు న్యాయం గుడ్డిదన్నారు కాని దానికి మెల్లకన్నులున్నవని చెప్పలేదే?...జడ్జి, ప్రాసిక్యూటరు ఒకరే కాకూడదు. జడ్జిగానీ, ముద్దాయిగానీ తనకుతానే శాసనంగా ఎంచుకోకూడదు అనే రెండు ముఖ్యసూత్రాలు సాధారణంగా గెలిటీగారికి తెలిసియుండవలసినది...అఖరుకు పంచతంత్రం కధల్లో ప్రపంచాన్ని శాసించాలని పోయిన హనుమంతుని సామెత ఔతుంది.

## సత్యాగ్రహ వార్తలు

### పెదచెరుకూరు:

శ్రీ పొన్నాల కోటారెడ్డిగారు ఆదినమే ఉదయం 8.30 గంటలకు సత్యాగ్రహం చేశారు. బొమ్మా కేశురెడ్డి, హనుమంతరావుగార్లు వచ్చారు. కేశురెడ్డిగారు మాట్లాడారు. 400 వందలమందిజనంవచ్చారు, వీరినికూడా సబ్ఇన్స్పెక్టరు అరెస్టుచేసి నెల్లూరుకు తీసుకపోయినారు.

### చెన్నూరు

కొన్నా సుబ్బయ్య రు 250 లు జుల్మానా 3 తేదీ చెల్లించారుగాన ఆదినమే విడుదల.

చిట్టంశెట్టి శేషయ్యగారు చెన్నూరులో సత్యాగ్రహం చేసిరి. పోలీసువారు వచ్చారుగాని అరెస్టు చేయలేదు. వెంటనే ఢిల్లీవైపు ప్రయాణమైరి. సభకు శ్రీ పసుపులేటి సిద్ధయ్యగారు అధ్యక్షత వహించిరి.

చెన్నూరు సత్యాగ్రహి అప్పకాయల విశ్వనాథంగారిని 3 రోజులు రిమేండులో ఉన్నందుకు జైలికేశారట సత్యాగ్రహులు. దీనితో వీరిని మూడుమార్లు జైలిపెట్టడం. సత్యాగ్రహి వాళ్లకే జైలిపెట్టి ఢిల్లీదారి బట్టాడులేండి!

★

### సత్యాగ్రహులకు బేడీలు

చాట్ల వెంకటచలమయ్య, శివపూజ చెంచయ్య, నగుటూరు నరసింహంగారలను తే 1 న రిమేండులోనుండి కోర్టుకు తెచ్చేటప్పుడు నెల్లూరు పోలీసులు బేడీలతో తెచ్చారు. ఎవరినో అవమానపరచాలనో? చివరికి చార్జిషీటు పెట్టక వదలిరి.

### కోవూరు సత్యాగ్రహి అరెస్టు.

3-2-41 తేది సా॥ 5 గం॥లకు గాదిరాజు వెంకయ్యగారు కోవూరు అనుపత్రివద్ద సత్యాగ్రహం చేయగా, పోలీసువారు అరెస్టుచేసిరి. వీరిని 4 వ తేదీ కావలిలో విచారించి కోర్టులేచే వరకు శిక్ష, 2 అణాలు జుల్మానా విధించిరి.

సభలో శ్రీ యం. హనుమంతరావుగారు, ఉపన్యసించిరి.

### ముత్తుకూరు సత్యాగ్రహం

తాళ్లపూడి వాస్తవ్యులు వేణుంబాక వీరరాఘవరెడ్డిగారు 4.2.41 తేది ఉ॥ 9.15 గం॥లకు ముత్తుకూరు రచ్చవద్ద సత్యాగ్రహం చేసిరి. వెయ్యిమంది ప్రజలు చేరిరి. శిలం సుబ్బరామానాయుడుగారు ముందుగా సభలో ఉపన్యసించిరి. పోలీసువాండ్లు వచ్చి వ్రాసుకొన్నారేగాని అరెస్టు చేయలేదు. సత్యాగ్రహి గ్రామమంతా తిరిగి వీధులలో యుద్ధవ్యతిరేక నినాదాలు చేసిరి.

వీరికి 3 తేది తాళ్ళపూడి పౌరులు డిన్నరు చేసిరి. 3 తేది కానుటూరు సుందరరామిరెడ్డి, డి. వి. రాఘవరెడ్డిగారలు టీ యిచ్చి సన్మానించిరి.

★

### సత్యాగ్రహి తల్లి మరణం

#### మునసబు ఆటంకం

చెన్నూరు పచ్చిగోళ్ళ యానాదిశెట్టిగారు 24 తేది తిప్పారపాడులో సత్యాగ్రహంచేయగా అరెస్టు చేయబడి నెల్లూరులో రిమేండులో ఉంచిరి. వీరితల్లి అప్పటికే జబ్బుగున్నది. అప్పటికేను 26 తేదీ స్వాతంత్ర్య దినోత్సవంనాడు పోరి గూడ యిచ్చి రాత్రి హాయిగా పడుకొని దీర్ఘనిద్ర పోయింది. కొడుకు రిమేండులో, తల్లి పరస్వర్గంలో. మరు రోజు మధ్యాహ్నం దాకా అక్కడగు అదికేశయ్య శవాన్ని ఎత్తకుండా అటకాయించాడు.

తర్వాత 27 తేది జిల్లాకలెక్టరువద్ద జామీను యిచ్చి కుమారుడువచ్చి తల్లికి అంత్యక్రియలు చేశాడులేండి!

వచ్చినవారిమీదకూడా దెబ్బలా? అదికేశయ్య నీకు?

—పౌరుడు.

# ★ సత్యాగ్రహ వార్తలు ★

## నెల్లూరుజిల్లాలో

శ్రీమతి గడ్డం లక్ష్మమ్మగారు (కాపువీధి, నెల్లూరు) తే 1-2-41 దీన ట్రంకురోడ్ బస్‌స్టాండువద్ద ఉదయం 9 గంటలకు సత్యాగ్రహం చేశారు. వేనవేలు జనం గుమిగూడినారు. సత్యాగ్రహి పుష్పమాలాలంకృత చేయబడినపిదప యుద్ధవ్యతిరేక నినాదములను పల్కినది. వెంటనే అరెస్టుచేయబడి, తే 3-2-41 దీన డిప్టీకలెక్టరు కోర్టులో హాజరుపరుచబడి, విడుదల గావింపబడినారు.

★

శ్రీ పాంచాలవరపు నాగేశ్వరరావుగారు తే 1-2-41 దీన సాయంత్రం 4 గంటలకు సంతపేటలో షుమారు 5 వందలమంది జనసమూహం యెదుట సత్యాగ్రహం చేశారు. బాలసుబ్రహ్మణ్యంగారు సభలో మాట్లాడిన పిదప, నాగేశ్వరరావుగారు యుద్ధవ్యతిరేక నినాదాలుపల్కినారు. వెంటనే అరెస్టుచేయబడి, తే 3-2-41 దీన విడుదల చేయబడి, తే 8-2-41 దీన కోర్టులో హాజరుకమ్మన్నారు.

★

శ్రీ కంచి రాఘవులుగారు తే 5-2-41 దీన నవాబుపేటలో రామక్రిష్ణ గ్రంధాలయంవద్ద ఉదయం 10 గంటలకు సత్యాగ్రహంచేశారు. అరెస్టుచేసి, 8 వ తేదీ వరకు రిమాండ్‌లో వుంచారు.

★

శ్రీ ఓరుగంటి వెంకటసుబ్బయ్య M. L. A. గారు అదినమే సా॥ 5½ గం॥ లకు ట్రంకురోడ్డు బస్‌స్టాండువద్ద సత్యాగ్రహం చేశారు. ముందుగా ప్రచురణలేక పోయినా, షుమారు 3 వేలజనం వచ్చారు. శ్రీ ముత్తరాజు గోపాలరావు రంగాచార్లుగార్లు ఉపన్యసించిన తర్వాత వెంకటసుబ్బయ్యగారు యుద్ధవ్యతిరేక నినాదాలు పల్కినారు. అరెస్టుచేసి, తే 6-2-41 దీన డిప్టీకలెక్టర్ కోర్టులో విచారణపై 6 నెలలు కఠినశిక్ష, 500 రూ. జరిమానా కట్టకపోతే 2 నెలలు శిక్ష, బి. క్లాసు, యిచ్చి ఎ క్లాసుకుశిఫార్సుచేయబడినది.

★

శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి (నెల్లూరు మునిసిపల్ చేర్మను) గారు ట్రంకురోడ్డు బస్‌స్టాండువద్ద 6-2-41 ఉ. 10 గంటలకు షుమారు 8 వేలమంది జనం ఎదుట సత్యాగ్రహం చేశారు. సత్యాగ్రహనోటీసు వైస్‌చేర్మను చంగన్నగారిద్వారా కలెక్టరుగారికి అందజేయబడినది. మొదట శ్రీ ముత్తరాజు గోపాలరావుగారు కాంగ్రెసు ఆశయములనుగూర్చి ఉపన్యసించినపిదప, పుష్పమాలాంకృతుడైన సత్యాగ్రహి యిట్లా అన్నాడు. నెల్లూరులోని 55 వేలమందిపురజనులు ఎన్నుకున్నస్థానంలోనుండిసత్యాగ్రహంచేస్తున్నాను గనక, మీ అందరి ఆమోదంతోనే ఈపని జరుగుతున్నదని చెప్పవచ్చును. నేను తిరిగీ వచ్చేటప్పటికి కనీసం ఖద్దరైనా అందరూ కట్టియుంటారని విశ్వసిస్తున్నాను. నిర్మాణకార్యక్రమం చాలా ముఖ్యం. విద్యార్థులకొకమాట. మీ కోర్కెననుసరించి 10 గంటలకే సత్యాగ్రహ సమయం నిర్ణయించుకున్నాను. కనక కాలేజీకమిటీ అధ్యక్షుడనైన నామాటను గమనించి దయచేసి అందరూ కాలేజీకి వెళ్లుమని ఆశిస్తున్నాను.— తర్వాత యుద్ధవ్యతిరేక నినాదాలుపల్కి అరెస్టుకాబడి డిప్టీకలెక్టరుకోర్టులో విచారణపై, ఏ. క్లాసు 6 నెలలు కఠినశిక్ష, 500 రూ. జుల్మానా. కట్టకపోతే 2 నెలలు శిక్ష విధింపబడినది.

రెడ్డిగారి సత్యాగ్రహ సందర్భంలో యీక్రింది విందులు, టీపార్టీలు జరిగినవి. తే 24-1-41 దీన అల్లీపురంవారల డిన్నరు. తే 3 వ తేదీ కాపువీధివారి టీ, డిన్నరు, దినమంతా జల్సా. తే 4 వ వైస్‌చేర్మన్ వె. సుబ్బయ్యగారి డిన్నరు. సా॥ వై. యం. బి. ఎ. వ్యాయామ మండలివారి టీ. కాలేజీ కమిటీవారి టీ. ఆరాత్రి మానె జగ్గయ్య ముండూరు రమణయ్యగార్ల డిన్నరు. 5 వ తేదీ ఉదయం, మునిసిపల్ ఉద్యోగులకాఫీ. మధ్యాహ్నం కౌన్సిలర్లుపక్షాన పత్తివారితోటలో డిన్నరు. సాయంత్రం టీ. 5 గంటలకు కోఆపరేటివు బ్యాంకు ఉద్యోగులు టీ. రాత్రి సి. వి. నరసింహారావుగారి డిన్నరు మాడరన్ హోటల్ మిద్దెమీద మద్రాసు స్టైయిల్లో జరిగినవి.

★

## సింగరాయకొండ

శ్రీ గుజ్జం చెంచయ్యచౌదరిగారు. (పలుకూరి వాస్తవ్యులు) తే 5-2-41 దీన సత్రం వద్ద సత్యాగ్రహం చేశారు. జిల్లాబోర్డు వైస్‌ప్రెసిడెంటు చెంచురామానాయుడు, బొమ్మ శేషురెడ్డిగార్లు అక్కడేవున్నారు. 300 మంది ప్రజలు సమావేశమైనారు. సత్యాగ్రహిని అరెస్టుచేయలేదు. యుద్ధవ్యతిరేక కేకలువేస్తూ, గ్రామాలవెంట బయలు దేరినాడు.

## కావలి

ఒంటేరు వరదారెడ్డిగారు (తిరుమలకొండారెడ్డిగారి పుత్రుడు, బ్రాహ్మణకాక) కోర్టుయెదుట అదినమే ఉదయం 10½ గంటలకు సత్యాగ్రహం చేశారు. వాగనూరు వీరరాఘవయ్యగారు మాట్లాడారు. 400 మంది జనం చేరారు. బొమ్మ శేషురెడ్డిగారుకూడా వున్నారు సత్యాగ్రహిని అరెస్టుచేసి, 3 గంటలకు కావలి డిప్టీమేజస్ట్రేట్ విచారణ ప్రారంభించారు. ఈ లోగానే వరదారెడ్డిగారి తండ్రిగారికి సమ్మన్ చేసి పిలిపించారు. పీనల్‌ప్రాసిక్యూషన్ 2-వ సాక్షిగా విచారించారు. ఈ తిరుమల కొండారెడ్డి 3 తేదీన డిప్టీకలెక్టరుకు పిటిషన్ పెట్టియున్నారట. దానిలో కొడుక్కు, తనకు ఆస్తి సంబంధం లేదనిన్నీ, ఆస్తిఅంతా తనదేననిన్నీ, కొడుక్కు ఉన్మాదం అనిన్నీ ఏమేమో వ్రాశారట. ఈ విషయాలే కోర్టులోగూడా విచారించగా చెప్పినారు. గాంధీ గారికికూడా వ్రాసియున్నాను- ఇంకా జవాబు రాలేదనికూడా చెప్పినాడు. సత్యాగ్రహి క్రాస్ చేయడంలేదనియు, హక్కు విషయం వచ్చినపుడు తెల్పుకుంటానుగాని, ఇక్కడికేం సంబంధంలేదని చెప్పినారు. తర్వాత సర్కిల్, సబ్‌యిన్స్‌పెక్టర్, డి. మేజస్ట్రేట్ కలసి మాట్లాడుకుని తర్వాత సత్యాగ్రహి తండ్రితో సబ్ ఇన్‌స్పెక్టర్ రహస్యంగా సంప్రతించి తర్వాత డి. మేజస్ట్రేట్‌తో మాట్లాడినారు. తర్వాత సత్యాగ్రహికి కోర్టులేచే వరకుశిక్ష, 100 రూ. జుల్మానా విధించడమైనది. చూచేవారికి ఇదొక తమాషాగా వుండినది.

★

## అల్లీపురం

శ్రీ సోమిరెడ్డి ఆదినారాయణరెడ్డిగారు తే 6-2-41 దీన ఉదయం 8 గం॥ సత్యాగ్రహం చేశారు. బొమ్మ శేషురెడ్డి, హనుమంతరావు ప్రభృతులువచ్చారు. సభలో శేషురెడ్డిగారు మాట్లాడారు. 300 మంది సభకు వచ్చారు. సత్యాగ్రహిని రూరల్ సబ్ ఇన్‌స్పెక్టరు అరెస్టుచేసి నెల్లూరుకు తీసుకు పోయినారు.

★

—కొరవ 7-వ, పేజీలో.

# ★ యుద్ధపురాణం

2-వ పేజీ కొరవ —

ముంచిన సబ్‌మెరైన్ మళ్లీ 10 వేల టన్నుల శత్రునౌకను టార్పిడో వేసి, ముంచింది. క్లిస్యూరా పర్వతశ్రేణి (8 మైళ్ళపొడుగు 8 వేల అడుగుల శిఖరాలు) గ్రీకువశమైనది. క్లిస్యూరా, టెమాట్ ప్రాంతంలో గ్రీకులకే పైచేయి. చాలా ఆయుధసామగ్రి, 270 మంది ఖైదీలు ఆల్బేనియా రంగంలో గ్రీకులకు పట్టుబడ్డారు. గ్రీసులో దాడివల్ల 67 గురు గతులు, 160 ఇండ్లు ధ్వంసం, 300 ఇండ్లు కొద్దిగా నష్టపడినవి.

★

బల్గేరియా పార్లమెంటులో 15 మంది సభ్యులు ప్రభుత్వానికి కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు వేసినారు. దీనివల్ల తెలిసేదేమంటే సోవియట్ రష్యా పలుకుబడి బల్గేరియన్ ప్రజాసమూహంలో ప్రాకడానికి ప్రారంభించిందని.

వాళ్లువేసిన ప్రశ్నలివి. 1. బోరిస్‌రాజు బెర్లిన్ నగరానికి దేనికి వెళ్లినాడు? 2. జర్మనీసైన్యం వచ్చి ఆక్రమించకుండా ఏమేమి భద్రత సంబంధమైన చర్యలు ప్రభుత్వం తీసుకొన్నది? 3. అమెరికానుండి కర్నల్ డోనోవాన్ ఎందుకువచ్చాడు? 4. ఆగ్నేయయూరపులో బల్గేరియా స్థానమేమిటిది? 5. రష్యానుండి వచ్చిన రాయబారి సోబొలెవ్‌తో ఏం సంభాషణజరిగింది? 6. శాంతిని కాపాడశక్తిగల గొప్ప తాటస్థ్యదేశం సోవియెట్ రష్యాయేనని ప్రభుత్వం గుర్తించినదా?

★

రుమేనియాలో ఐరన్ గార్డు యువజనసమితి నిషేధింపబడినది. అనుమతిలేనిది ఎట్టిసభలు జరుపరాదు. దగ్గర ఆయుధాలుచిక్కితే ఉరిశిక్ష. రుమేనియాలో శాంతిని, తద్వారా ఆగ్నేయ యూరపులో శాంతిని కాపాడడం ప్రతి రుమేనియన్ పౌరుని విధియని ప్రధాని అంటనెస్కూ ప్రకటిస్తున్నాడు.

★

హంగరీ యుగోస్లేవియాలకు ఒడంబడిక జరిగింది. అక్షరాజ్యాలకు అనుగుణ్యంగానే వున్నదట ఆసంధి.

## జపాను రాజకీయాలు

దక్షిణ సఖలిన్ జిల్లాలో చేపలవ్యాపారంలో ఆనాదిగా జపానుకు రష్యాకు తగాదావుంటూ వచ్చింది. దాన్ని పరిష్కారం చేసేందుకు ఇరుపక్షాలప్రతినిధులు 10 మందిగల కమిటీ ఏర్పాటయింది.

ఆదీకాక వాణిజ్యరాయబారాలు రెండుదేశాల మధ్య ప్రారంభం కానున్నవి. దానివల్ల జర్మనీకి జపానువరకు రష్యానుండా రహదారి కావచ్చునట.

*

దక్షిణ తూర్పు[illegible]లో జపానుకోర్కెను నిరాకరిస్తూ [illegible]లోని హాలండ్ ప్రభుత్వం రాయబారిద్వా[illegible] జపానుప్రభుత్వానికి సంకేతం పంపిరి. ఆ[illegible]స్నే మేము గుర్తించమని జపాను అంటు[illegible]. నేరుగా దక్షిణ తూర్పుదీవులతోనే [illegible]రాయబారాలు సల్పుకుందట. తూర్పుఆసియాలో జపానుయొక్క ఉత్తమ స్థానాన్ని ఎవ్వరూ కాదనలేరట.

బర్మారోడ్డుమీద బాంబులువేసి, ఆరోడ్డును తెగగొట్టే ప్రయత్నం జపానువైమానికులు చేస్తున్నారట.

దక్షిణహోనాన్‌లో భయంకరంగా జపానువారు దాడిసల్పుతున్నారట.

మరొకప్రాంతంలో చైనావారు జపానును తరిమికొట్టుతున్నారట.

చైనా యుద్ధంవల్ల, వరిబియ్యం, కొంత ప్రమాణం నిర్ణయించి పెట్టుకొనటానికింత - అని జపానులో నిర్ణయించవలసివచ్చింది. విదేశీయ [illegible]రకపు రేటుకూడా మార్పు కావలసివచ్చింది

## థాయిలాండ్ తగాదా

జపానువారి మధ్యవర్తిత్వంవల్ల ఇండోచైనా థాయిలాండులకు మధ్య శాంతి చేకూరిందని విన్నాము. జనవరి 31 తేదీన 10 గంటలకు సంధి పత్రంమీద సంతకాలైనాయి.

కాని ఆతర్వాత సంధిని ఇండోచైనా భగ్నం చేసిందని థాయిలాండ్ ఫిర్యాదుచేసింది. మళ్లీ పరిస్థితులు శాంతించేట్లే కన్పిస్తున్నది.

## సోవియట్ రష్యా

దేశంలో [illegible]సన్నాహం చేస్తున్నది. యుద్ధంలో కా[illegible]యొక్క ప్రాముఖ్యాన్ని గూర్చి సేనాని [illegible]న్యసించాడు. వీళ్లమీదికి దండెత్తేవారెవర[illegible]

## ఇండియాలో మళ్ళీ ఇటాలియన్ ఖైదీలు.

యుద్ధంలో బ్రిటిష్‌వారికి పట్టుబడ్డ ఇటాలియన్ ఖైదీలలో ఇప్పటికి 3 జట్లు ఇండియాకు పంపించివుండినారు. నాల్గవజట్టు 900 మంది 8 తేదీన దిగినారు.


నెల్లూరు కొత్తహాలులో

ఫిబ్రివరి 5 తే నుండి ప్రదర్శింపబడుతున్నది-

## భూకైలాస్

ఈచిత్రం ఆంధ్రదేశంలో 14-12-40 తేదీ నుండి దిగ్విజయ యాత్ర సాగిస్తున్నది. లక్షలకొలది ప్రజలు విరగబడి చూస్తున్నారనేదే మేమిచ్చేసాక్ష్యం—

1940లో వచ్చిన తెలుగు చిత్రాల్లో యిదే ప్రజల మంగళాశీర్వాదాలతో విజయవంతగా నడిచిందని అందరూ అంగీకరించిన మాటే!

నెల్లూరు మండలీయులు గూడా ఈ సదవకాశం [illegible]విడువ కూడదు సుమా!

## 'స్నేహం' చాలగొప్పది.

### శ్రీమతి సరోజినీనాయుడు హెచ్చరిక

కాంకాయిలో ఒకానొక సమావేశంలో మైనారిటీల హక్కులు అనువిషయమై మాట్లాడుచూ శ్రీమతి సరోజినీ నాయుడు గారిలా అన్నారు.

"సంఘాలమధ్య పొత్తుకుదరకపోవడానికి కారణంవారు జీవిత సమస్యలను సత్యదృష్టితో చూడకపోవడమే. మెజారిటీ, మైనారిటీల సమస్యలు శాసనశాఖల ప్రకారం పరిష్కారం కాలేవు. అవి సహకారదృష్టి ప్రకారమే పరిష్కారం కావలె.

......అన్ని సంఘాలవ్యక్తులతో సమానత్వం ప్రసరింపజేయుటానికి కాంగ్రెస్ కంకణం కట్టుకొనియున్నది.

......మహమ్మదీయులు కొత్త సీమ కావాలంటున్నారు. అనవసరంగా భయంతప్ప ఇట్టి కోరికకు కారణంలేదు. కాని పేదలు, అజ్ఞానులను సన్యాంపిల్లడి చేయడానికి అవసరమైన ప్రయత్నాలన్నీ జరుపబడును."

## గాంధీజీ స్టేటుమెంట్లను ప్రభుత్వం నిషేధించరాదు

### పత్రికాసంపాదకుల తీర్మానం

న్యూఢిల్లీలో ఈనెల 2 తేదీన అ॥ భా॥ పత్రికా సంపాదకుల స్థాయీసంఘం ఈక్రింది తీర్మానం గావించింది.

"ఇండియా దేశ ప్రజాహితజీవితంలో గాంధీగారికివుండే పలుకుబడిని, వారిప్రకటనలలో ప్రజలకుండే ఆసక్తిని ప్రభుత్వంవారు గుర్తించినందుకు ఈసభవారు సంతోషిస్తున్నారు. కాబట్టి వారిస్టేటుమెంటులను ప్రభుత్వం నిషేధించరాదని ఈసభవారు కోరుతున్నారు. అట్లు చేయవలెనంటే ఆర్డర్లు ప్యాసుచేసేముందు వారు సెంట్రల్ అడ్వయిజరీ కమిటీవారిసలహా పొందవలెను.

## ఆంధ్రదేశపత్రికా సంపాదకులప్రథమ సమావేశము.

ఆం॥ దే॥ పత్రికాసంపాదకుల ప్రథమ మహాసభ ఈనెల 9 తేదీ బెజవాడలో సమావేశమౌనుండి. దానికి "కాగడా" పత్రికా సంపాదకులు శ్రీ శాఖిధర్మారావు గారు అధ్యక్షులు. "ఆంధ్రపత్రిక" సంపాదకులు శ్రీ న్యాయపతి నారాయణమూర్తి గారు సభాప్రారంభకులు అని తెలియుచున్నది.

## వితంతు వివాహ సహాయక సభ

2.2.41 తేదీన కార్యనిర్వాహకసమావేశం శ్రీ గొంట్లా శ్రీరాములు బి. ఏ. బి. యల్. గారి అధ్యక్షతన నెల్లూరు ఉస్మాన్ సాహెబుపేటలో శ్రీ వి. యస్. కృష్ణాగారింట్లో జరిగినది. సభయొక్క భవిష్యత్కార్యక్రమం చర్చించబడినది.

★

## కావలి విద్యార్థిసంఘం

1.2.41 తేదీన సమావేశమై కావలి విద్యార్థిసంఘ కార్యవర్గం ఈక్రిందితీర్మానాలు గావించింది. కావలి హైస్కూల్లో డిబేటింగ్ పద్ధతిని ఏర్పాటుచేసినందుకు హెడ్‌మాస్టరుగారిని అభినందించినది. స్కూల్లో లైబ్రరీ ఇంకా సరిగా ఏర్పడవలెను. విద్యార్థుల సంఖ్య పెరగడం శోచనీయం.

## కబోది

—టి. సి. కేశవరావ్.

పట్టణంబంతయును కష్టనాశగోముదు
నిలువలోపల తిరుగుచు నున్న గాని
పగలు ఆకలి చేసి బిచ్చగాళ్లు
బువ్వయే దొరకకుండె కబోదికకట.

కనులు కనపడకను, కటికచీకట్లు యున్న
పోయిరా పోయను పాలతియొకతె,
ఆకలిబాధచే వాయాసపడుమంటి నన
తల్పుమూసెదు చెప్పలేకదు,
కనులు చిరిగెడు నాకు కనికరింపు మటన్న
కసిరి కొట్టినట్టి కులటయొకతె,
చేసవాడను చేను బాధగల్గెనటన్న
నడునడుమునిలుచు జడుడొకండు
అక్కటా యొక్కచుంకాడ వార్తగొనరు
పిలిచి కటకంబు పెట్టెడి పాపిలేదు
కనలుచున్నవి పేగులు ఆకల్తవలన
నంమ దీనా తిరిగుచై భిక్షగాడు
పట్టణమశ్యంబునదా
నిట్టటుదిరుగాడి యల్లనల్లన జనుచున్
చెట్టుమొదట కూలంబడె
నట్టే కడకక్లెతోడ నాకలిబాధన్.

## శ్రీభారతమాత

తే॥ పండవానల కోర్చియు - పండియేన
పమ్మఫలితంబునింటికి - తెమ్ముకోనియు
కడుపుకూటికి చాలని - కాపులున్న
మాతశ్రీమాత భారతమాతదిలతు ॥

—చింతలపాటి సీతాపతిరావు.

## కృష్ణజిల్లాబోర్డు ఎన్నికలు

కృష్ణజిల్లాబోర్డుకు తిరిగీ ఎన్నికల నిమిత్తం 20 తారీఖున నామినేషనులు పిలువబడుననియూ కాంగ్రెసు తరఫున ఏ ఒకరిద్దరోతప్ప మిలిగిన వారందరూ తిరిగీ అభ్యర్థులుగా నిల్చబడుదురనియు రూఢిగా తెలియుచున్నది.

★

### ఇండియాకు నూతన కమాండర్ ఇన్ చీఫ్

జనరల్ సర్ క్లాడ్ ఆచిన్‌లెక్ గారు నూతనంగా పదవీ నలంకరించారు. వీరుగత సంవత్సరం నార్వే, ఫ్రాన్సు మొదలైన దేశాలలో సైన్యాధిపత్యం వహిస్తూవుండినారట.


50 సం॥లుగా ప్రఖ్యాతి చెందిన

**మదనమంజరి మాత్రలు**

నాయుక్షీణత మలబద్ధకము, స్వస్థ స్థలనము, వీటికి ఉత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇవి శక్తిమును, వీర్యమును, అధికపరచి దేహమునకు క్రొత్త ఉత్సాహంకలిగించును. వెల డబ్బీ రు 1
మదనమంజరిఫార్మసీ, చైనాబజారు మదరాసు
నెల్లూరు: ఆర్యక్ ఫార్మసీ, ట్రంకురోడ్డు.
కావలి : ఓరియంటల్ స్టోర్సు.



**సరియైన జోశ్యము.**



పండిట్ యు. యస్. కె. స్వామి, ఆస్ట్రాలజర్ | ప్రొ॥ యల్. జి. యస్. మణి బి. ఏ. (ఆనర్సు) గణికుడు.

5 ప్రశ్నలకు 1 రు., సం॥ ప్రతినెలకు 2 రు., దశకు 5 రు., జన్మజాతకం 10 రు., జన్మించిన స్థలం, తేది, కాలం లేదా వ్రాయుకాలం వ్రాయండి.
బృహత్ జ్యోతిషనిలయం,
71 అగ్రహారం, పరసువాకం, మద్రాసు.

**ఉచితము.**

మీరు గనేరియా (సెగ లేక పచ్చ కాక) అను వ్యాధి నుండి బాగుపడవలచిన మాచే వ్రాయబడిన:
"సెగరోగము"
అను పుస్తకమును చదువుడు. పోస్టు ఖర్చులకై 0-0-9 పోస్టు టిక్కెట్లను పంపినచో తెలుగు పుస్తకము ఉచితముగా పంపెదము.
గనోరిక్ లేబరేటరీ,
నెల్లూరు.

డాక్టరు. కె. వి. నాయుడుగారి

**పవనామృతం (Regd.)**

కన్ను, మూతి వంకరపోవుట, మాటకొంచెముగా నుండుట, కాలు, చెయ్యి పడిపోవుట, నడుము క్రిందిభాగము చచ్చుపడుట మున్నగువాత వ్యాధులను గ్యారంటీగా నివారణచేయును.
వారం మందు వెల రు 5-0-0.
డాక్టర్. కె. వెంకయ్య నాయుడు,
శిఖరంవారివీధి, నెల్లూరు.

**కుష్ఠు బొల్లి : వగైరా**

కుష్ఠు, బొల్లి, మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం
బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు
జి. వి. రెడ్డి, గోపాలపురం తూ॥ గో॥ జిల్లా

డాక్టరు. జె. రామయ్యశాస్త్రిగారి

**లివర్ అండ్ స్ప్లీన్ స్పెసిఫిక్**

బిడ్డల బిళ్లలు, బల్లలు వ్యాధులను గ్యారంటీగా నివారించును
— వెలస్వల్పము గుణమధికము —
నెలమందు రు 5-0-0 లు మాత్రమే
డా॥ జె. రామయ్య శాస్త్రి అండ్ సన్స్,
ద్రోణంరాజువారివీధి, నెల్లూరు.

నమ్మకమయిన నగల వర్తకులు

**గుండాల పేరారెడ్డి**

చిన్నబజారు - నెల్లూరు.
నమ్మకమగు బంగారు, వెండి నగల వర్తకులు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడియున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును




**డాక్టర్ సి. ఎ. కె. చార్య**



పల్లు స్పెషలిష్టు
బృందావనం,
నెల్లూరు.

ఆంధ్రదేశమందు వాడిని పరీక్షించి, సాధ్యాసాధ్యముల నిర్ణయించుటయందు అగ్రగణ్యులు, దీర్ఘవ్యాధి చికిత్సయందు నిపుణులు.
కన్సల్‌టేషన్ ఫీజు రు 1-0-0
టవున్లో ఇంటికివచ్చుటకు 2-0-0
గురువారం సాయంత్రంనుంచి, అది వారం సాయంత్రం వరకు నెల్లూరులో నుందురు.

**శ్రీ కృష్ణ భగవానుని సాక్షాత్కారము నందుటకు ఒకే మార్గము**



ప్రత్యేక తగ్గింపు ధరలు
2 పటములు చేరి రు. 3-0-0
(పోస్టేజి ప్రత్యేకము)
(ఆర్డరుతో అడ్వాన్సు పంపుడు)
ఆధ్యాత్మిక లేక పటములు పంపుటకు వీలుపడదు.
20" × 28" అం॥ సైజున 12 రంగులలో దళసరి కాగితము మీద జర్మనీలో ముద్రించబడిన శ్రీ గీతా రహస్య చిత్రములతో మీ గృహముల పావనము గావించుకొని, భక్తి, పారవశ్యములతో భగవత్సాక్షాత్కారము నందుడు. వేలకొలది భక్తుల గృహముల నలంకరించి యున్నవి. నేడే మీ గృహమును గూడ నలంకరించుకొనుడు.
ఆర్డరు యిచ్చువారు అడ్రస్సు పూర్తిగాను జిల్లా తపాలాఆఫీసు పేర్లు స్పష్టముగా తెలుపవలెను. ఏజంట్లుకావలయును. నియమ నిబంధనలకు వ్రాయండి—
హెడ్ ఆఫీసు: ఎం. వి. శ్రేష్ఠి, ప్రొప్రైయిటరు,
శ్రీమద్గీతాలయం. 230, దేవరాజమొదలివీధి, మదరాసు.



శ్రీ విరాట్ స్వరూపము

శ్రీ గీతా స్వరూపము

4 వ పేజీ కొరవ—

# ★ గురప్ప!

నా కండ్లకొక భయంకరదృశ్యము గపించింది. సీమకుక్క గురప్పమీదికి దూకాలని ప్రయత్నం చేస్తున్నాది. గురప్ప కొరడాతో వర్షం కురిపిస్తున్నాడు దానిమీద, దగ్గర చేరనీకుండా. దాని ముఖంనిండా నెత్తురు క్రమ్ముకొండింది. మెట్లమీద నిల్చుని రెడ్డి కుక్కను ప్రోత్సాహం చేస్తున్నాడు. గుండెలపై చేతులు పెట్టుకొని చైతన్యరహితంగా యీ దృశ్యాన్ని చూస్తూ నిలుచుంది కమలమ్మ.

మరొక్షణంలో సీమకుక్క తోక ముడుచుకొని కూలబడింది. ఆ క్షణంలో గురప్ప రెడ్డి మీదికురికి కుక్కను కొట్టిన కొరడాతో కాళ్లమీద చేతులమీద విరామం లేకుండా గుప్పించాడు. రాళ్ల దెబ్బకు వణుకుతూండే పాము మెలికలు తిరిగినట్లుగా తిరుగుతూ పరిగెత్తాలని ప్రయత్నం చేసి, ఉపయోగం లేక శక్తి లేక కూలిపోయినాడు రెడ్డి. కమలమ్మ ఒక్క పరుగున వచ్చి రెడ్డి దేహాన్ని తన దేహంతో కప్పేసింది. మరుక్షణంలో నేను గురప్పను చేరుకొని రెండు చేతులూ గట్టిగా పట్టుకున్నాను. చెప్పటానికింత కాలం పట్టినా ఒక్క నిమిషంలో జరిగిందిదంతా. కమలమ్మ కండ్లనుంచి ధారాపాతంగా నీళ్లు కురుస్తున్నాయి. ఎంతైనా కన్నతల్లి! పొంగిపొర్లుతుండే దుఃఖ కెరటాల్లోంచి వినివినబడనట్లుగా యీ మాటలు వినబడ్డాయా తల్లి గొంతులోంచి

"గురప్పా! నన్ను కొట్టు కొరడాతో! నా ప్రాణాలున్నంతవరకు అబ్బాయిమీద మరో దెబ్బ పడనివ్వను"

గురప్ప నిర్విణ్ణుడైనాడు. దోడుతీసిన గుర్రంవలె రొప్పుతున్నాడు. కమలమ్మను చూడగానే ఆతనిబలం పూర్తిగా ఉడిగిపోయింది. నా చేతుల్లోకి వొరిగిపోయినాడు. అప్రయత్నంగా కొరడా చేతిలోంచి జారిపోయింది. అతనికన్నుల్లోంచికూడా అశ్రుధారలు సాగ మొదలెట్టాయి. రెండు చేతుల్లో కండ్లుమూసుకుని ఒక్క పెట్టున యేడ్వ మొదలెట్టాడు.

కమలమ్మ మాతృవాత్సల్యం ఆరని గుండెను కరగించింది. నవమాసాలు గర్భాంతరంలో పోషించి, తరువాత ప్రాణతుల్యంగా పెంచి పెద్దచేసినా చివరకు తన్ను దూషించి మాట్లాట్టం కూడా మానేసి క్షణక్షణానికి తనకడుపును బండలతో నింపుతుండే కొడుకు కష్టపడుతుంటే చూచి సహించలేక వాడి కల్మషదేహానికి తన దేహాన్నడ్డంపెట్టి ప్రాణాన్ని త్యజించడానికైనా సిద్ధమైన ఆ దివ్యప్రేమ, ఆ అమూల్యానురాగం ఆ అపూర్వత్యాగానురక్తి, అతన్ని ఆశ్చర్యచకితుణ్ణి చేసిందంటే, ఆ తల్లి కండ్లల్లో వెలిగే దివ్యజ్యోతి ముందర నిలవటానికతనికశక్యమైందంటే ఆశ్చర్యమేముంది!!

"అమ్మా! నన్ను క్షమించు! నా హృదయాన్ని దహిస్తుండే క్రోధం నన్నంధుణ్ణి చేసింది." అని కమలమ్మ పాదాలు పట్టుకున్నాడు.

"గురప్పా! నీవు కాదు శిక్షవిధించింది! వాడి పాపఫలమే నీకీ ఆవేశం కలుగజేసింది. ఇందులో నీతప్పు మాత్రమేముంది?"

★

మరునాటి దినం రెడ్డి పట్నం పోయినాడు. మూడు నెలలైనా యింటివైపుకు తిరిగిరాలేదు. ఆరాత్రి జరిగిన విచిత్ర సంఘటనలు, నాకు, గురప్పకు, రెడ్డికి కమలమ్మకు తప్ప మరెవ్వరికీ తెలియనే లేదు.

—

మోతాదు-
ఇంజక్షనువలె పనిచేయును
## ఎలిగర్ శాంపిల్
—జి—
అన్ని సెగలకు గంటలలో పనిచేయును.
రెండు మోతాదులలో సగము గుణము. నాల్గు మోతాదులలో పూర్తి గుణము.
ఆరు మోతాదులలో శాశ్వత గుణము. పథ్యం లేదు! పిచ్చి కాకి లేదు!
క్రైసేరయా ఎంతకొత్తదైనను, ఎట్టి మొండిజాతిదైనను, ఎంత పాతదైనను, ఎంత భయంకరమైనను గంటలలో పనిచేయును. క్రొత్త వాటిలోగలుగు మరుకు మంట నిముషములలో తగ్గును. గనేరియాను దూరముచేసి, ఇంద్రియమును గట్టిపరచి క్రొత్త రక్తమును పట్టించి మిలమిలలాడు తేజస్సు, ఉల్లాసము గలిగించును.
ఒక్క మోతాదు గల పెట్టె 1-కి రు 0—13—0. వీ. పి. చార్జీలు ప్రత్యేకము
హోల్ డిస్ట్రిబ్యూటర్సు: **ఆణి అండు కో., బెజవాడ.**
నెల్లూరుజిల్లాకు ఏజంట్లు:— సి. సుబ్బారావు & సన్సు, నెల్లూరు.
స్టాకిస్టులు:— డి. సుబ్రమణ్యం, కావలి; వెంకటేశ్వర అండ్ కో, నెల్లూరు; M S రామా ఫార్మసి, ఆత్మకూరు; అల్లూరు డ్రగ్ స్టోర్సు, అల్లూరు; షేకు మహబూబ్ హుస్సేన్, గూడూరు; యల్. గోకుల్ దాస్, పడుగుపాడు; అప్పా అండ్ కో, మద్రాసు; బెజవాడ మెడికల్ స్టోర్సు, బెజవాడ; రాధాకృష్ణా మెడికల్ స్టోర్సు, ఏలూరు; ఆబ్బాసియా మెడికల్ హాల్, కాకినాడ; ఎ. యస్. రావు అండ్ కో, బందరు; ది మెడికల్ హాల్, గుంటూరు; తెనాలి; రాజా పెద్ద సుబ్బారాయుడుగారు, నంద్యాల; తదితర ముఖ్యమైన మందులషాపులలో విక్రయం.



## డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను, బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.


ట్రేడ్ మార్కు



రిజిష్టరు 2480
కాకర్ల కామాక్షయ్యగారి
## పక్షవాత నివారిణీ డిపో.
మా భువనేశ్వరి గుళికలు పక్షవాతం, రుద్రవాతం, చచ్చు, తిమ్మెర్లు కుదిర్చి కోట్లకొలది జనులకు ఆపత్కాలములలో ప్రాణదానమొసగి ప్రపంచమంతటను ప్రసిద్ధి చెందినవి. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో మార్కుగల ఔషధములు మాత్రమే ఉపయోగించుడు.
యితరులు యిదే పేర్లు పెట్టుకొని మోసగించుచున్నారు గనుక ఫోటో ట్రేడ్ మార్కు గమనించిచూడుడు.
8 రోజులకు భువనేశ్వరి గుళికలు, తైలం, కంటిమందు రు 8—0—0
కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు,
183 కాకర్లవారివీధి, నెల్లూరు.



నూతనపద్ధతులలో మా 250 రకముల మందులను,
మా ఔషధములను, మా శాస్త్రము మా గ్రంథము
లను, "సుధ" యను మా మాసపత్రికయు
ప్రతిగ్రామమునందలియు మా ప్రతినిధుల
ద్వారను—
డాక్టర్. శ్రీ సౌందర్యలక్ష్మి శ్రీ
బెజవాడ (శ్రీ) రాజనగరం




అత్యుత్తమమైన
రంగూన్
వజ్రములకు
నవనాగరిక ఆభరణములకు, రజత గృహోపకరణములకు
నమ్మకమైన స్థలము
"శేట్. బాబులాల్ జవాన్ మల్ అండు కో"
మీ విశ్వాసములకు పాత్రులైన
నగల వర్తకులు,
"జయలక్ష్మి విలాస్"
చిన్న బజారు, BJN నెల్లూరు.
ఎనామెల్ కలరు వేయబడిన, బంగారు గాజులు, ఉంగరములు
వెండి పట్టి-గొల్సు రకములు
తయారు చేయించువారు
వివిధ డిజైనుల, వెండి పట్టి గొల్సు
రకములకు మొత్త విక్రయదారులు




ఒకసారి "వెల్కమ్" బీడీ త్రాగిచూచిన దానిసువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు—

## రేడియో మార్టు
(కోమలవిలాస్ ఎదురుట పిడ్డైపైన)
ట్రంకురోడ్డు, నెల్లూరు.
గవర్నమెంటు సర్టిఫికేట్లుపొంది, అనుభవము గల రేడియో నిపుణులచే అన్నిరకముల రేడియోసెట్లు రిపేరు చేయబడును.
క్రొత్త రేడియోలు, వాటిసామాన్లు, రేడియం బ్యాటరీలు కూడ సరసముగా దొరుకును.

## గంధక రసాయనం
శాస్త్రోక్తమైనది తప్పక గుణమిచ్చునది. చక్కగా శుద్ధిచేసి తయారు చేయబడినది. సమస్త సవాసంబంధమగు వ్యాధులను హరించును. చర్మరోగములు కురుపులు తీట తామెర్లు మేహపొడలు. మహాకుష్ఠువులు, శిర్లంచిన ముఖవ్యాధులు దుర్బలత్వము మొదలగు అనేక వ్యాధులను తప్పక హరించును—



గ్యారంటీ యివ్వబడును.
20 రోజులకు
10 తు. సీసా 1-కి రు 1-8-0
యన్. వి. శాస్త్రి అండు కో
మున్నవరం
పెరిదేపి పోస్టు — (వయా) ఒంగోలు

1941 ఫిబ్రవరి 1 తేదీనుండి

# నరూస్పస్

## క్రొత్త సీజన్ ప్రారంభం.

రాకాఫీ, పీబెర్రీ, ఎక్స్ట్రాబోల్డ్ చిల్లరిగా, ప్రత్యేక సీజన్ రేట్ల ప్రకారం అమ్మబడును. 3 పౌన్లు, 7 పౌన్లు సంచులు పేపరు పేకెట్లలో దొరకును.

మాకు నేరుగా వ్రాసిగానీ, లేక మా కంపెనీ బ్రాంచీలవద్దగాని, విచారించి, ఈసారి కాఫీ కొనుగోలు చేయండి.

మా బ్రాంచీలుండే స్థలాలు:—

చెన్నపట్నం (10 బ్రాంచీలున్నవి) - సేలం - తిరుచినాపల్లి - బెంగుళూరు - మధుర - కోయంబత్తూరు - కడలూరు - చిదంబరం - తంజావూరు పుదుచ్చేరి - వేలూరు - మాయవరం - ట్రిచ్చూరు - పాల్ఘాట్ - ఎర్నాకులం - నెల్లూరు - రాజమండ్రి - బెజవాడ - తిరునల్వేలి - నాగర్కోయిల్ - త్రివేండ్రం - కాలికట్ - కాకినాడ - నాగపూర్ —

నర్సూస్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీ,
సేలం.









*SALE! SALE! SALE! Reduced Sale Price Rs. 3-12-0*

జెంట్స్ లివర్ రిస్టువాచ్ నెం. 44



పూర్వపుధర రు. 8. ప్రస్తుతధర రు. 3-12-0. స్విడ్జర్లాండ్ దేశములో లివర్ సామానులతో చేయబడినది. ఒక్క నిమిషమైనను తేడా లేక కాలం సరిగా చూపును. మా అంతటను అనేకవేలు యీమాదిరి గడియారములు అమ్మియుంటిమి. కాని యింతచౌకైన ధరలకు అమ్మియుండలేదు. చేతియందు ధరించిన బంగారపు అభరణమువలె యుండును. రోల్డుగోల్డు కేస్ నెం. 44 రు 3-12-0. 3 సం॥ గ్యారంటీ.

వెస్టరన్ స్విస్ వాచ్ కంపెనీ, పోస్టుబాక్సు 68, మద్రాసు.

**Western Swiss Watch Co.,**

*Direct Importers* POST BOX No. 68 MADRAS.



నెల్లూరు జిల్లా

# కోఆపరేటివ్ బ్యాంకి (లిమిటెడ్.,)

నెం. **2523**

స్థాపితము — 1918. నెల్లూరు, బ్రాంచి: కావలి.

అధ్యక్షులు:

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు (జమీందారు)

సీజను డిపాజిట్లు రూ 1000-0-0 లు, అంతకు పైబడిన మొత్తము 6 మాసములు వాయిదాకు నూటికి సంవత్సరము 1-కి రూ 2-8-0 ల వడ్డీ చొప్పున హెడ్డాఫీసులోను, కావలి బ్రాంచిలోను తీసుకొనబడును.

వివరములకు బ్యాంకీ సెక్రెటరీ నెల్లూరికి గాని, లేక బ్రాంచి మేనేజరు కావలికి గాని వ్రాయవలెను—

నెల్లూరు
7—12—40

ఖం. కృష్ణారావు,
సెక్రెటరీ.



నకలుమందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము




# అమృతాంజనము





## తామరమందు

సకలవిధములైన చర్మవ్యాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును



## PARALYSIS CURE

## పక్షవాతమునకు



# నెల్లూరు జిల్లాలో అరెస్టుగాని సత్యాగ్రహులు

## 10 మంది డిల్లీ దారిబట్టి నడచుట

ప్రతిచోట సత్యాగ్రహులకు పూలమాలలు, విందులు-
సభలు- ఉపన్యాసాలు మహావైభవంగా జరుగుట-

ఫిబ్రవరి తే 1 ది వస్న్నూరుపోలూరులో మోచర్ల హనుమంతరావున్నూ, నాయుడుపేటలో ఆరవభూమి రామచంద్రారెడ్డిగారున్నూ, సత్యాగ్రహం చేసిరి. ఆ సమయంలో కమతం షణ్ముఖం, ఇంటి కృష్ణరావు, ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం, ముంజులూరు రాజాగార్లు ఉపన్యసించిరి. వందల కొలది ప్రజలు ఆదరించిరి. ఆ నేతలు పూలమాలలు వేసిరి.

పోలీసులుండిరి. కాని సత్యాగ్రహులను అరెస్టు చేయలేదు.

### ఢిల్లీవైపు యాత్ర

వెంటనే సత్యాగ్రహులు యుద్ధవ్యతిరేక కేకలు వేయుచూ ట్రంకురోడ్డున ప్రయాణం సాగించిరి.

ఈ సభలకు వచ్చిన బద్దెపూడి వెంకట నారాయణరెడ్డి, ఆ పేరారెడ్డి సత్యాగ్రహులు పోవలసిన గ్రామములు, మార్గమును యీక్రిందివిధముగ నిర్ణయించి, సత్యాగ్రహులను సాగనంపిరి. వీరు చూపకుండా వారు గ్రామం వదలుతుంటే, చూపరులకు అయోధ్యను రాముడు వదలునప్పటి దృశ్యం జ్ఞాపకానికివచ్చింది.

31-1-41 తేది కోటపోలూరులో సత్యాగ్రహం చేసిన, పోలీసులచే అరెస్టు కాబడని శ్రీ పవని వెంకటకృష్ణయ్యగారుకూడ యీజట్టులో చేరిరి. అంతా కాలినడకన ప్రయాణమే!

శ్రీ ఇంద్రగంటి సుబ్రహ్మణ్యంగారు వీరివెంట ప్రచారము చేయుటకు నియమింపబడిరి.

### యాత్రవివరాలు

1-2-41 తేది కోటపోలూరు (3 మైళ్లు) శ్రీ పేరారెడ్డిగారింట షడ్రసోపేతమైన విందు. పోలిరెడ్డిపాళెం (7 మై.) కొండా సుబ్బారెడ్డిగారి ఆతిధ్యం.

2-2-41 తేది అక్కరపాక (1 మై.) నెమిలిమిట్ట అగ్రహారం ($1\frac{1}{2}$ మై.) దొరవారిసత్రం ($1\frac{1}{2}$) ఏకొల్లు, శ్రీ వేణుంబాక వెంకటసుబ్బారెడ్డిగారు, "కాఫీ" యిచ్చిరి. గోసనూరు రాచపాళెంలో (6 మై.) అన్వల్ రాజా, పుల్లంరాజాగార్లు మేళతాళములతో సత్యాగ్రహులను ఎదుర్కొని పూలమాలలువేసి, ఊరేగింపుతో వైభవముగ గ్రామవుత్సవము జరిపిరి. చావిడివద్ద సుబ్రహ్మణ్యం ఉపన్యసించిరి. తర్వాత సత్యాగ్రహులు యుద్ధవ్యతిరేక నినాదములు చేసిరి.

వేణుంబాక ($2\frac{1}{2}$ మై) శ్రీలక్ష్మీరెడ్డిగారివిందు రాత్రినిద్ర.

3-2-41 తేది పాళెంపాడు, వెంకటరెడ్డిపాళెం, నెలబల్లె, నాయుడుపేట (8 మై.) మ॥ 11 గం॥లకు చేటకురాగా సత్యాగ్రహులను శ్రీ మిరియాల గోవిందు; రేవతా నెందురామయ్యగార్లు ఆహ్వానించిరి. గోవిందు సత్యాగ్రహులను అభ్యంగన స్నానములు చేయించిరి.

సా॥ 3-30 గం॥లకు సభజరిగింది. వీధుల్లో కేకలువేయుచూ తుంబూరుకుపోయిరి.

తుంబూరు (2 మై) హరిజనవాడలో సభ జరిగింది.

ఓజిలి (5 మై) ఓజిలి పిచ్చిరెడ్డిగారు ఆతిధ్యమొసగిరి. రాత్రి సభజరిగింది. వీధుల్లో సత్యాగ్రహులు యుద్ధవ్యతిరేక కేకలు వేసిరి.

4-2-41 తేది గూడూరుకు (11 మై) ఉ॥ 8-30 గంటలకు చేరిరి. ఆతిధ్యఆదరాలు శ్రీ ఏనుగ వర్సారెడ్డిగారివి. కాంగ్రెసుసంఘమువారు సత్యాగ్రహులను వుత్సవంగా తీసుకొనిపోయి, మనుబోలుమార్గమున వదలిరి.

తత్పూర్వం చావిడివద్ద జరిగినసభలో శ్రీ శిద్దయ్య, ఇంటికృష్ణరావు, సుబ్రహ్మణ్యంగార్లు ఉపన్యసించిరి. చెన్నూరు సత్యాగ్రహి చిట్టం శెట్టి శేషయ్య అరెస్టుకానందున వీరిలో కలుసుకొనిరి.

సా॥ 6-30 గం॥లకు యీసత్యాగ్రహులు మనుబోలుకు (8 మై) చేరిరి.

### ముగింపు!

1 తేదినుండి 4-వ తేది సాయంకాలమువరకు 16 గ్రామములు 55 మైళ్లు కాలినడకనతిరిగిరి.

★

### గూడూరు వదలబడిన సత్యాగ్రహుల ఢిల్లీయాత్ర!

శ్రీ ఏనుగ వరసారెడ్డి అమరాశివయ్య, యీగంటి రామలింగం, అప్పకాయల విశ్వనాథశర్మ గార్లు యీక్రింది విధముగ గ్రామాలుతిరిగిరి.

తే 1-2-41 ది గూడూరు వదలి మనుబోలు చేరుట. అక్కడ సభ, యుద్ధవ్యతిరేక ప్రచారం
తే 2-2-41 ది చెర్లోపల్లి, కుడితిపల్లి, మనవనూరు
తే 3-2-41 ది లక్ష్మీనర్సాపురం, పిడూరు
తే 4-2-41 ది మనుబోలు చేరిరి.

★

### సత్యాగ్రహులు మనుబోలునుండి ఢిల్లీప్రయాణం సాగించుట

సత్యాగ్రహులైన (1) ఏనుగ వెంకటనర్సారెడ్డి, (2) అప్పకాయల విశ్వనాథం; (3) చిట్టంశెట్టి శేషయ్య, (4) అమరా శివయ్య, (5) యీగంటి రామలింగం, (6) మోచర్ల హనుమంతరావు (7) పవని వెంకటకృష్ణయ్య, (8) ఆరవభూమి చంద్రారెడ్డి, (9) చాట్ల వెంకట చలుమయ్యశెట్టి, (10) కనుపూరు వెంకట్రమణారెడ్డి గార్లు 4 తేది సాయంత్రం మనుబోలులో సమావేశమై ముందు కార్యక్రమం నిర్ణయించుకొనిరి.

ఈప్రోగ్రాము నిర్ణయించుటలో బద్దెపూడి వెంకట నారాయణరెడ్డి, మన్నేపల్లి హనుమంతరావు మనుపూరు పిచ్చిరెడ్డి, దేగా రామిరెడ్డి ప్రభృతులు కూడా పాల్గొనిరి. మనుబోలులో సాయంత్రం బహిరంగసభ జరిగింది. వెల్లూరు వెంకటశేషయ్య హనుమంతరావు, యన్. రంగాచార్యులు, రామానాయుడు గారలు మాట్లాడిరి.

★

### ముందుప్రోగ్రాము

ఫిబ్రవరి తే 5 ది కొండూరు, కొమ్మలపూడి, 9 తేది గురివిందపూడి, చవటపాళెం. 7 తేది కనుపూరు, వెంకటాచలసత్రం. 8 తేది సర్వేపల్లి 9 తేది పొట్టెంపాడు. 10 తేది పెనుబర్తి, కసివెలపాడు. 11, 12 తేదులు కనుపర్తిపాడు. 13 తేది కొండాయపాళెం. 14 తేది నెల్లూరు.

★

5 తేదీరాత్రి సత్యాగ్రహులు కొమ్మలపూడి చేరారు. కనుపూరు చంద్రారెడ్డిగారింట్లో ఆతిధ్యం రాత్రి గ్రామంలో పెద్దసభజరిగింది. యుద్ధవ్యతిరేకప్రచారం, నిర్మాణ కార్యక్రమాలనుగూర్చి శ్రీ ఏనుగ వెంకటనర్సారెడ్డి, మోచర్ల హనుమంతరావుగార్లు మాట్లాడారు.

6 వ తేదీ ఉదయం గురువిందపూడికి కాలినడకన వెళ్లారు.

### జోహన్స్ బెర్గ్ లో కొట్లాటలు.

ఆఫ్రికా దక్షిణభాగంలోవుండే జోహానిస్బర్గు నగరంలో అక్కడ పోలీసులు, సోల్జర్లు మధ్యగొప్ప కొట్లాటలు జరిగినవట. వేలకొలదిమంది పాల్గొన్నారట. 140 మంది గాయపడ్డారు.

---

### కడలూరు మున్సిపాలిటీ రద్దు.

మదరాసు ప్రభుత్వంవారు కడలూర్ మున్సిపలు సంఘమును రద్దుచేసిరి.




త్వరలో! ★ ★ ★ వచ్చుచున్నది!

గజపతీ పిక్చర్సు వారి ప్రథమ ఆంధ్రచిత్రం

## నారదసంసారం లేక (కృష్ణనారది)

దిగ్దర్శకుడు: శ్రీ శ్రీ శ్రీ యస్. జి. దేవకుమార్ సాహేబ్

ప్రాక్పశ్చిమ చలన చిత్రకళాభ్యుదయములలో ఆరితేరిన రాజకుమారులు.

పాటలు - సంభాషణలు : ఆంధ్రకవితా విశారద తాపీ ధర్మారావు

కలకత్తాలో విశ్వవిఖ్యాతి నొందిన స్టూడియోలో నిర్మాణము

***For Particulars:***

**V. A. RAJU,**
**Production Manager.**
31, Russa Road - Bhawanipur, CALCUTTA.

# 11 కేంద్రాలలో విడుదల!




డైరెక్షన్: ఆర్. యస్. ప్రకాశ్

**నటీనటులు:**

కె. పుష్పవల్లి-
సూరిబాబు-
రామకృష్ణశాస్త్రి-
టి. సుందరమ్మ-
పారుపల్లి సుబ్బారావు-

*

త్వరలో
తయారుకానున్నవి

## బభ్రువాహన్

(తెలుగు)

డైరెక్టర్:
అర్. యస్. ప్రకాశ్

బుకింగుకు:
ఆర్. యస్. పి. పిక్చర్సు
మైలాపూరు, మద్రాసు.

*

## మాయపిల్ల

డైరెక్టర్:
ఆర్. యస్. ప్రకాశ్

డిస్ట్రిబ్యూటర్లు:
కాంటినెంటల్ పిక్చర్సు
కార్పరేషణ
బెంగుళూరు.

ఆంధ్రదేశంలో టాకీ డిస్ట్రిబ్యూషణ:

## న్యూ టాకీ డిస్ట్రిబ్యూటర్సు, నెల్లూరు.

ఇతర వివరములకు:

**ఆర్. యస్. పి. పిక్చర్సు**
మైలాపూరు, మద్రాసు.

Printer, Publisher, and Editor: N. V. Ramanayudu, Zamin Ryot Power Press, 168 Danduvari St. Nellore.